# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 21 అక్టోబర్ 2024

Digital Edition


## కర్ణాటకకు ముఖ్యమంత్రిని అవుతా



ప్రజా గొంతుక డెస్క్ భారత మాజీ ప్రధాని దేవెగౌడ కుమారుడు, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. 2028 లోపు తాను మళ్లీ కర్ణాటక ముఖ్యమంత్రి అవుతానని పేర్కొన్నారు. ప్రజలు కోరుకుంటే తాను ముఖ్యమంత్రిని అవుతానని, వారు తనకు మరో అవకాశం ఇస్తారని నమ్ముతున్నానని కుమారస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. 2028లోపు ప్రజల మద్దతుతో సీఎంగా బాధ్యతలు చేపట్టి, మరింత అద్భుతంగా పని చేస్తానని పేర్కొన్నారు. గతంలో కర్ణాటక సీఎంగా తాను చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని చెప్పారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం కొనసాగదని, ఆ పార్టీ ఎమ్మెల్యేలే సర్కారును పడగొడతారని కుమారస్వామి అన్నారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ప్రజలు ఎమ్మెల్యేల పట్ల ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ నేతల్లో పెరిగిపోతున్న అసంతృప్తి పార్టీకి నష్టం చేస్తుందని, త్వరలోనే ఆ విభేదాలు బయటకు వస్తాయని అన్నారు.అప్పటి వరకు తాను వేచి చూడాల్సిందేనని కుమారస్వామి వ్యాఖ్యానించారు. కాగా 2006 %-% 2007, 2018 మే నుంచి 2019 జూలై వరకు కుమారస్వామి రెండుసార్లు కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేశారు. రెండు పర్యాయాలు సంకీర్ణ సర్కారుకు నాయకత్వం వహించారు. ప్రస్తుతం ఆయన కేంద్ర ఉక్కుశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనని చంపాలని చూస్తున్నారని అన్నారు. తనని (కేఏ పాల్) చంపితే స్వర్గానికి పోతా.. మీరు చస్తే నరకానికి పోతారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ, అమిత్ షా లకు సెక్యూరిటీ కోసం లేఖ రాశానని పాల్ అన్నారు. తనను (కేఏ పాల్) చంపాలని అనుకున్న వారే చచ్చి పోయారని కీలక వ్యాఖ్యలు చేశారు. అందరికోసం పనిచేస్తున్నా.. పని చేస్తూనే ఉంటానని పాల్ అన్నారు. కేసులు వేస్తున్నా.. కోర్టుల్లో పోరాడుతున్నా.. ఎన్నో కేసుల్లో స్టేలు తీసుకువస్తున్నా అన్నారు. కేసులు వెనక్కి తీసుకోవాలని బెదిరింపులు వస్తున్నాయని అని తెలిపారు. మోడీ, చంద్రబాబు, పవన్.. కాంగ్రెస్ లు నాకు శత్రువులు అన్నారు. గ్రూప్ వన్ అభ్యర్థుల ఆందోళన పై ఆయన స్పందిస్తూ.. వేలాది మంది గ్రూప్ వన్ అభ్యర్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభ్యర్థులపై పోలీసు దాడులు బాధాకరం అన్నారు. అభ్యర్థులను గాయపరచడం సరైందా అన్నారు. పరిపాలన చాత కాకపోతే సిఎం రేవంత్ రెడ్డి రాజీనామా చెయ్యండి అన్నారు. వేలమందినీ ఎందుకు కొడుతున్నారు? అని ప్రశ్నించారు. ఇల్లీగల్ అర్డర్స్ ను ఇంప్లిమెంట్ చేస్తున్నారని అన్నారు. పోలీసులు పిచ్చి పిచ్చి గా వ్యవహరిస్తున్నారు.. వారిపై కేసు వేయాల్సి వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి మారాలి.. రైతులు ఆత్మహత్యలు, నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగేలా చేస్తున్నారని మండిపడ్డారు.




## జీవితంలో రిస్క్ తోనే విజయం

ప్రజా గొంతుక డెస్క్ జీవితంలో రిస్క్ లేకుండా గొప్ప విజయాలు సాధించలేమని.. త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేమని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు.మహాత్మాగాంధీ,




జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతోమంది నాయకులు మనందరికీ ఆదర్శం. నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నాను. నాయకులు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం.. ఇలా అన్నీ త్యాగం చేయాలి. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలి. సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలి. ఐఎస్బీలో ఉన్న వారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు. హైదరాబాద్ను 600 మిలియన్ సిటీగా మార్చేందుకు మీ అందరి సహకారం కావాలి. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో పోల్చను. న్యూయార్క్, లండన్, పారిస్తో పోల్చాలనుకుంటాను. మీరంతా



తెలంగాణలో 2, 3 ఏళ్లు పనిచేయాలి. మా ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చు. కానీ.. మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్ అందిస్తుంది. దురదృష్టవశాత్తు ఒలింపిక్స్లో భారత్ స్వర్ణపతకాలు గెలవలేకపోయింది. అక్కడ అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలి” అని రేవంత్ పిలుపునిచ్చారు.

## యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ సేవలు

ప్రజా గొంతుక డెస్క్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ను స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో నిర్మాణం చేశామన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి తెలంగాణకు రైల్వేల విషయంలో అన్యాయం




జరిగిందన్నారు. నూతన రైల్వే లైన్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే హైదారాబాద్ లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగుడతోపాటు అదనంగా చర్లపల్లిని నాలుగో నూతన రైల్వే స్టేషన్ గా రాబోతుందని తెలిపారు. దీనికారంగా హైదారాబాద్ లో ట్రాఫిక్ తగ్గుతుందని తెలిపారు.ప్రధాని నేతృత్వంలో ఈ రైల్వే స్టేషన్ ను తక్కువ సమయంలో నిర్మించామని తెలిపారు. ఇప్పటికే 98 శాతం పూర్తి అయ్యిందని తెలిపారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ను 430 కోట్ల రూపాయాలు ఖర్చు చేసి నిర్మించామన్నారు. రైల్వే ట్రాక్ నిర్మాణంతో పాటు కొత్త టెక్నాలజీతో అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. దివ్యాంగులకు, వృద్ధులకు మెట్లు ఎక్కడానికి ఎస్కలేటర్లు, లిఫ్ట్ లు ఏర్పాటు చేశామన్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి వెళ్ళడానికి కనెక్టివిటీ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. భరత్ నగర్, మహాలక్ష్మీ నగర్ వైపున 80 అడుగుల మేర రోడ్లు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం మాష్టర్ ప్లాన్ తయారు చేసిందని, వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి స్థాయిలో ఇక్కడనుండి రోడ్లు కనెక్టివిటీ ఉంటేనే ఉపయోగం ఉంటుందన్నారు.

## హైడ్రా పై తప్పుడు ప్రచారం...

### అనుమతులు ఉన్న వారు భయపడాల్సిన అవసరం లేదు

ప్రజా గొంతుక డెస్క్ హైదారబాద్ లో ఆక్రమణలకూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన చేసింది. అనుమతులు ఉన్న వారు భయపడాల్సిన అవసరం లేదని ట్వీట్ చేశారు.చట్టబద్ధంగా చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉన్న అన్ని రియల్ ఎస్టేట్ వెంచర్లు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. సరస్సులు, చెరువుల సమీపంలో అన్ని అనుమతులున్న నిర్మాణాలను కూడా కూల్చివేస్తారని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉన్న ఏ నిర్మాణాన్ని కూల్చివేయబోమని తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైడ్రా ఈ ఆదేశానికి ఖచ్చితంగా కట్టుబడి ఉంటుందని ట్విటర్ వేదికగా వెల్లడించింది. హైదరాబాద్ లోని బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ పరిధిలో ఆక్రమణలకు గురైన నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. హైడ్రామా కూల్చివేతపై కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నక్రమంలో హైడ్రా వివరణ ఇచ్చింది.




## దీపావళి కిఉచితంగా గ్యాస్ సిలిండర్లు

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా మహాశక్తి పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపింది. ఈ పథకంలో భాగంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వనుంది ప్రభుత్వం.. ఈ పథకం అమలుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.. తెల్లరేషన్ కార్డుదారులు 1.47 కోట్ల మంది ఉన్నారు. వీరికి సంవత్సరం 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తే రూ.3640 కోట్లకు పైగా ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ పథకంపై మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. దీపావళి సందర్భంగా ప్రతి ఇంట్లో పండుగ వెలుగులు తీసుకొస్తామని అన్నారు. దీపావళి నుండి దీపం పథకంలో ఉన్న పేద కుటుంబాలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి.. సంవత్సరానికి మూడు వేల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం.. కూటమి ప్రభుత్వంలో మంచి జరుగుతుందని మహిళలు పెద్ద ఎత్తున ఆశీర్వదించారన్నారు.



# పర్యవేక్షణ కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్నపాయం

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ కేంద్రప్రభుత్వం పథకాలపై సమీక్ష సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.భద్రాచలం ఐటీడీఏ పిఓ గహుల్.ఎంపీలు ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.అనంతరం అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో మెడికల్,రోడ్లు,విద్య,అంగన్వాడి, బ్రిడ్జిలు,విద్యుత్, పోషకాహారం, మున్సిపాలిటీ,మంచినీరు, రైల్వే ఇలా అనేకమైన సమస్యలపై ప్రభుత్వ అధికారులతో చర్చించారు.పెండింగ్ లో ఉన్న వర్కులను కంప్లీట్ చేయాలని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నెక్స్ట్ జరిగే రివ్యూ మీటింగ్ లో మా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జితేష్ వి పాటిల్,భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్,ఎంపి రామ సహాయం రాగురాం రెడ్డి,ఎంపీ బలరాం నాయక్,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,భద్రాచలం ఎమ్మెల్యే, తెల్ల వెంకటరావు వైరా ఎమ్మెల్యే మాలోత్ రామాదాస్,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి శ్రీ బండారి రమేష్

మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో అశ్వియుజ మాసం సంకష్టహర చతుర్థి వేడుకలు

ప్రజా గొంతుక,/షాద్ నగర్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 20వ వార్డులోని వినాయక గంజ్ గణేష్ దేవాలయంలో ఆదివారం అశ్వియుజ మాస సంకష్టహర చతుర్థి పూజలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాన్ని పట్టణానికి చెందిన మెయిన్ రోడ్డు సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిపించారు.ఈ పూజలో ముఖ్య అతిథులుగా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్ మరియు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి శ్రీ బండారి రమేష్ పాల్గొన్నారు. గణనాథుడికి మరియు శివుడికి ప్రత్యేక పూజలు చేయబడినవి.ఈ కార్యక్రమానికి మలగారి సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి దంపతులు, గజవాడ నర్సింలు, అంతటి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, ఆలయ ట్రస్ట్ సభ్యులు ఓం ప్రకాష్, మహావీర్, సురేందర్, సుదీప్ దంపతులు, షుగన్ చందు దంపతులు, పి గోపాల్, కత్తి శేకరప్ప, ఆలయ పూజారి రాజన్ పండిత్ శుక్లా, ఇతర మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు.ఈ వేడుకలు హిందూ సమాజానికి ఎంతో ముఖ్యమైన అనుభవాన్ని అందించాయి.

# భారీ వర్షాల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడుతున్న పోలీసులను అభినందించిన హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు

ఎస్సై గుండ్రాతి సతీష్ ను హృదయపూర్వకంగా కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో




కురవి మండలం, అక్టోబర్ 19, శనివారం: మహబూబాబాద్ జిల్లా జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ ఆదేశాల మేరకు, మహబూబాద్ జిల్లా కమిటీ తరపున ఈరోజు కూరవి మండలం ఎస్సైగా పనిచేస్తున్న గుండ్రాతి సతీష్ ను హృదయపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, "ఈ మధ్యకాలంలో భారీ వర్షాల వల్ల ప్రజలను రక్షించుటలో పోలీసుల పాత్ర మరువలేనిది" అని అభిప్రాయపడారు. మరింతగా, ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకుండా ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ విషయంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని అన్నారు.పోలీసులు సూచించే సూచనలు, సలహాలు, జాగ్రత్తలు పాటించడానికి ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ గండి మురళి, జాయింట్ సెక్రటరీ ధర్మేశ్వరరావు, కురవి మండలం మోయిన్ పాషా, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వాణి, సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటనపై సిపి పూర్తి విచారణ చేయాలి

బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి ౹ నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో




మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 19, శనివారం: అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవాసంఘం ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడుమంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ, పాలకుర్తి పోలీస్ స్టేషన్లో జరిగిన సంఘటనను వెంటనే వరంగల్ సి పిగారు పూర్తి విచారణ చేసి, స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా, బాధిత కుటుంబానికి వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సెక్రటరీ గండి మురళి, జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వరరావు, మోయిన్ పాషా, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వాణి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడమే

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్లే అంజయ్య యాదవ్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



వానాకాలం రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఎగ్గొట్టడం రైతులను మోసం చేయడమే అని పేర్కొంటూ, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని ఎంపీడీఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించింది.ఈ నిరసన కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, "వానాకాలం పంట సీజన్‌లో రైతులకు రైతుబంధు నిధులు అందుతాయన్న ఆశలపై ప్రభుత్వం నీరు పోసిందని" ఆరోపించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసా సాయం ఈ సీజన్‌కి ఇవ్వలేమని చెప్పడం ద్వారా లక్షలాది రైతుల నోట్లో మట్టికొట్టిందని విమర్శించారు."ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని" డిమాండ్ చేశారు. "ప్రభుత్వం చేస్తున్న తప్పులను బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంగా ప్రశ్నిస్తుందనీ, రైతుల హక్కుల కోసం పోరాడుతామనీ" వారు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, వెంకట్ రెడ్డి, లక్ష్మన్ నాయక్, వెంకటేష్ గౌడ్, పిల్లి శేఖర్, నందకిశోర్, జూపల్లి శంకర్, ఏజాజ్ (అడ్డు), పర్వేజ్ హుస్సేన్, బిలాల్, సాదిక్, శంకర్, వేణుగోపాల్, బిక్షపతి, రామరాజు, రవి, నర్సింలు, ఈశ్వర్, షబ్బీర్ లాల, నిజాం, ఇర్ఫాన్, కాట సుధీర్, గణేష్ గౌడ్ తదితర బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన నీలం మధు, బండారి గంగాధర్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 20 :



మెదక్ జిల్లా కంటెస్టెడ్ క్యాండెట్ నీలం మధు అన్నగారు మరియు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పిల్లుట్ల గ్రామానికి చెందిన మస్కూరి మల్లికార్జున చెరువులో పడి చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు%ఎ% బిజిర్ యువసేన సభ్యులు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మీ కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సహాయ సహకారాలు మా చేత అందిస్తామని మాట ఇవ్వడం జరిగింది.ఈ గ్రామానికి ఎన్ని జన్మల బంధమయ ఎన్నో ఆర్థిక సేవలు ఆర్థిక సహాయాలు మీ గొప్ప మనసుకు పాదాభివందనం జై ఎన్ఎంఆర్ %ఎ% జై బిజిఆర్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పెద్ద గొల్ల నాగయ్య,గుల్లయ్య గారి కిష్టయ్య, గుర్రాల నెల్లూరు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుల్లయ్య గారి రాములు,గొల్ల బిక్షపతి, బిజిఆర్ యువసేన సభ్యుడు కుమ్మరి నాగరాజు,గొల్ల గోనయ్య, పెద్దపులి కిష్టయ్య,గుర్రాల శంకర్, మంగళపర్తి మల్లయ్య, బోను శ్రీను,కొత్తపల్లి నాగేష్,మానపల్లి మల్లేష్. మస్కూరి కన్నయ్య. గుల్లయ్య గారి మధు. గాండ్ల ఆంజనేయులు,గాండ్ల దాసు, పెద్దపులి మహేష్,బోను సాయి కిరణ్. చాకలి మహేష్. మస్కూరి మహేష్,బోను స్వామి,గుర్రాల భూపాల్,బబ్బురి శివశంకర్, గుర్రాల స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్

## నినాదాలతో హోరెత్తిన కొందుర్గ్ మండల కేంద్రం

రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్,

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో




రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కొందుర్గ్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం,రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం కొందుర్గ్ మండల కేంద్రంలోని చౌరస్తాలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున నిరసనను నిర్వహించారు.మండల నాయకులు వైస్ ఎంపిపి రాజెశ్ పటేల్, మండల అధ్యక్షుడు శ్రీదర్ రెడ్డి, జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ మాట్లాడుతూ, "రైతు బంధు ఇవ్వలేని అసమర్థ పాలన, రైతులకు వానాకాలం రైతు బంధు ఇవ్వలేమని చెప్పడం సిగ్గు చేటు. రైతులకు మోసం చేసిన ప్రభుత్వం బాగుపడ్డట్లు చరిత్రలో లేదు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టె రోజులు త్వరలోనే ఉంటాయని తెలియజేశారు" అన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గ్ వైస్ ఎంపీపీ రాజెశ్ పటేల్, కొందుర్గ్ మండల అధ్యక్షుడు శ్రీదర్ రెడ్డి, కొందుర్గ్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మాజి ఎంపిటీసీ గొపాల్, మాజి సర్పంచులు బిమయ్య, కుమ్మరి బలరాజ్, గొపాల్, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు విజయ్, సీనియర్ నాయకులు కలాం, యువజన విభాగం అధ్యక్షుడు శ్రీకంత్, బీసీ అధ్యక్షుడు బలరాజ్, సోషల్ మీడియా అధ్యక్షుడు సచిన్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మాజి ఉప సర్పంచులు, వివిధ గ్రామల నాయకులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా నిలిచిన జంగారెడ్డిపల్లి బిఆర్ఎస్ పార్టీకి చెందిన మనసున్న దాతలు

## ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త పసుల శివ (32) అనారోగ్యంతో దసరా పండుగ రోజున మరణించారు. శివ నిరుపేద కుటుంబం కావడంతో ఆయన మరణం ఆ కుటుంబంలో తీవ్ర బాధను మిగిల్చింది.

ఈ సంఘటన తెలుసుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు, పార్టీ నాయకులు, మరియు ఇతర దాతలు ఆ కుటుంబానికి అండగా నిలిచి సాయం అందించారు. తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, పసుల శివ కుటుంబానికి ఒక లక్ష పదహారు వేల రూపాయలు (రూ. 100,116) అందజేశారు. గ్రామస్థులు, ఇతర దాతలు కలిసి మరొక రూ. 84,000 సమకూర్చారు. మొత్తంగా రెండు లక్షల రూపాయలు (రూ. 200,000) ఆ కుటుంబానికి అందజేశారు.దాతల జాబితా:నిర్మల శ్రీశైలం గౌడ్: రూ. 30,000పార్టీ అధ్యక్షుడు ఎన్నం మోహన్ రెడ్డి: రూ. 5,000ఎన్నెడ్ల అంజిరెడ్డి: రూ. 5,000ఇతర బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తమ వంతు సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన కటికే మహేష్

## ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా వ్యూ



రాజేందర్ నగర్ మైలర్దేవ్పల్లి డివిజన్ కి చెందిన కోయిల్కర్ అనిల్ కుమార్ గారికి గత 6 నలలుగా అనారోగ్యంతో డాక్టర్ని సంప్రదించగా తన రెండు కిడ్నీలు పనిచేయడం లేదు అని డాక్టర్లు ధ్రువీకరించారు. పైగా చికిత్స నిమిత్తం ఐదు లక్షలు ఖర్చవుతాయని చెప్పారు. వారికి అత్యధిక ఆర్థిక సహాయం చేసి మన ఐక్యతను చాటుకున్నాం. నియోజకవర్గానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం అనారోగ్యంతో దివాళి పడింది. రెండు కిడ్నీలు ఫెయిల్ అయి దినావస్థలో ఉన్న ఈ కుటుంబానికి మానవత్వం చూపించిన హైవే దాబా ఓనర్ కాటికే మహేష్, సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న వెంటనే స్పందించారు.అతను కుటుంబానికి ఒక నెల కాలం సరిపడే నిత్యవసర సరుకులను, అలాగే ఆర్థిక సహాయాన్ని అందించడానికి వారి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, "వారి అనారోగ్యం చూసి నాకు చాలా బాధగా ఉంది. మీరూ మీకు తోచినంత సహాయం చేయగలరని కోరుకుంటున్నాను" అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇతరులు కూడా పాల్గొని, సహాయానికి అందించినందుకు మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ చేసిన ఈ సేవా కార్యక్రమం నిజంగా స్ఫూర్తినిచ్చేలా ఉంది.

# ఎన్నికల హామీలను నెరవేర్చాలి..

రైతుల కడుపు కొట్టిన రైతు వ్యతిరేకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రైతు బందు 15,000 వేలు వెంటనే ఇవ్వాలి వర్షాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్..మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కేబి.రాజు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల బారాస పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పెద్ద గ్రేట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు స్వామి వివేకానంద ప్రధాన చౌరస్తా దగ్గర రైతుబంధుపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై మోసం చేస్తున్న సందర్భంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య,మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సింలు,సొసైటీ డైరెక్టర్లు కొండయ్య,కటికే నర్సింలు, మాజీ ఎంపీటీసీ సత్తయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు రాములు, సీనియర్,జూనియర్స్,నాయకులు చంద్రయ్య, పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ రాములు,మాజీ సర్పంచులు లక్ష్మయ్య,మంజుల గోపాల్,శాంతి తులసిరామ్,అంజయ్య,లౌక్య నాయక్,రవి నాయక్,మాజీ ఎంపీటీసీ,వెంకట్,శ్రీశైలం,మాజీ వార్డ్ నెంబర్ లక్ష్మీ వెంకట్ రాములు,గ్రామ కమిటీ అధ్యక్షులు సాకలి మొగులయ్య,కులకచర్ల మండల బారాస పార్టీ సోషల్ మీడియాకన్వీనర్ నాగని బిచ్చన్న, వివిధ గ్రామాల కార్యకర్తలు,పాల్గొన్నారు.

# జీవో నం. 29 ని రద్దు చేయాలి: బిసి సమాజ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ :అనుముల నవీన్ కుమార్

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:
## నల్లగొండ జిల్లా :అక్టోబర్: 20



రాజ్యాంగ విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 29 ని వెంటనే రద్దు చేయాలని బిసి సమాజ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ అనుముల నవీన్ కుమార్ డిమాండ్ చేశారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అత్యధిక మార్కులు వచ్చిన ఓపెన్ క్యాటగిరిలో కలపకుండా రిజర్వేషన్ కేటగిరీలో కలిపి మరో బీసీ, ఎస్సీ,ఎస్టీ కి అవకాశం లేకుండా మోసం చేస్తూ అగ్రవర్ణాల వారికి అవకాశం కల్పిస్తున్న జీవో 29 వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు..జీవో 29 ని రద్దు చేయాలని గత కొన్ని రోజులుగా శాంతియుత నిరసనల దీక్షలు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తూ, అగ్రవర్ణ ఆదిపత్య కులాలకు అనుకూలంగా తీసుకువచ్చిన జీవో 29 ని రద్దుచేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలను కాపాడాలి అని ఆయన కోరారు..కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇటువంటి నిరసన దీక్షలు చేపట్టడం దురదృష్టకరమని రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన క్షణం నుంచి అగ్రవర్ణాల కు తొత్తుగా వ్యవహరిస్తూ, ఉద్యోగాల విషయంలో అగ్రకులాల వాళ్లే ప్రభుత్వ ఉన్నతాధికారులుగా నియమించుకునే తలంపుగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని నవీన్ కుమార్ అన్నారు..ఈ జీవో 29 రద్దు చేయకుంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడగట్టుకోవాల్సి వస్తుందని, భవిష్యత్తులో ఒక ఉద్యమం రూపంలో ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామనీ నవీన్ కుమార్ హెచ్చరించారు.

# రైతు హామీలను సంపూర్ణంగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్
ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



రైతు హామీలను సంపూర్ణంగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన రైతు భరోసా ఇవ్వలేమని వ్యవసాయ మంత్రి తుమ్మలప్రకటించడం రాష్ట్ర రైతాంగాన్ని తీవ్ర నైరాశ్యం లోకి నెట్టిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక మాట మాట్లాడి ప్రజల ఓట్లతో గెలిచి మళ్ళీ అధికారంలోకి వచ్చాక మాట మార్చడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్నిదగా చేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదన్నారు.వానాకాలంకోతలు ప్రారంభమైన ప్రస్తుతతరుణంలో పెట్టుబడి సాయం ఇచ్చేది లేదని మంత్రి తుమ్మల చెప్పడంయావత్ తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచటమే.2 లక్షల లోపు ఋణమాఫీ కాని రైతులందరికీ తక్షణమే ఋణమాఫీ అమలు చేయాలని కోరారు.అన్న-దాతలను ముంచిన ఏ ప్రభుత్వం మనుగడలో లేదు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉంటారన్నారు.

# చైర్మన్ ప్రొ.నరసింహం వివరిస్తున్న సివిల్ ఇంజనీర్ పల్లా ఉదయ్ రెడ్డి.

ప్రజా గుంతక అక్టోబర్ 19 డివిజన్ ప్రతినిధి సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



హైటెక్ సిటీ లో ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అతిపెద్ద ప్రొటోటైపింగ్ కేంద్రం %ట-ఔశీతీఎం% లో శనివారం తలపెట్టిన "%ూతీఎష్ట్రఱవష్ఠం% ప్రదర్శన" లో, దేవరకొండ ఖిల్లా మరియు అనుసంధానంగా ఉన్నటువంటి చెరువుల అభివృద్ధి కి సంబంధించి %×చీఱ×ూచీ ×చీూ×ఖుజు ూఖీ ూ=జఎ×ుజుజుూ (××ూూ%) చైర్మన్ ప్రొ.నరసింహం వివరిస్తున్న సివిల్ ఇంజనీర్ పల్లా ఉదయ్ రెడ్డి, అదేవిధంగా దేవరకొండ లో గల భౌగోళిక సంపదను అభివృద్ధి చేస్తే దేవరకొండ మంచి పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుంది అని , అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రతిపాదిత %ఖీూఖ=ఎ జ×% కి అతి చేరువలో అనగా కేవలం 50 %ఖవీ% ల పరిధిలో ఉండడంతో, రాబోయే రోజుల్లో పాశ్చాత్య దేశాల్లో వంటి ప్రకృతి ఆధారిత సాఫ్ట్వేర్ కంపెనీ లు కూడా నెల్కొల్పగలిగే అద్భుత భౌగోళిక సదుపాయాలు దేవరకొండ ఖిల్లా మరియు అనుసంధానం గా ఉన్న చెరువులకు ఉన్నాయని వివరిస్తూ, యువ ఆర్కిటెక్ట్ ల సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. త్వరలోనే ఆయా ప్రతిపాదనలు ప్రభుత్వ పెద్దలకు , తెలంగాణ టూరిజం పెద్దలకు వివరించి దేవరకొండ పర్యాటక అభివృద్ధి కి సంబంధించి ముందుకువెళ్లనున్నామని వివరించడం జరిగింది.

# మాలల ఆత్మ గౌరవ సభకు తరలి రండి

ఆత్మ గౌరవ సభ వాల్ పోస్టర్ విడుదల ఎస్సి వర్గీకరణకు వ్యతిరేక ఉద్యమం ఉధృతం చేస్తాం మాల మహానాడు రాష్ట్ర నేత కుంద మల్లికార్జున్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మాలల ఆత్మ గౌరవ సభకు తరలి వచ్చి ఎస్సి వర్గీకరణకు వ్యతిరేక ఉద్యమం ఉదృతం చేస్తామని మాల మహానాడు రాష్ట్ర నేత కుంద మల్లికార్జున్ అన్నారు. ఆదివారం అమ్రాబాద్ మండల పరిధిలోని మాధవానిపల్లి,బి.కే తిరుమలాపూర్, లక్ష్మాపూర్,వంగురోనిపల్లి,కొత్తపల్లి, మల్కమామిడి,వెంకటేశ్వర్ల బాయి, తుర్కపల్లి, మన్ననూర్ తదితర గ్రామాలలో పర్యటించి ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జెడ్పీ గ్రౌండ్లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర నేత కుందా మల్లికార్జున్ అన్నారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర నేతలు కుంద మల్లికార్జున్,కల్మూల నాసరయ్య,మధ్యల దివాకర్ లు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో ప్రతి ఇంటి నుంచి ప్రతి గ్రామం నుంచి మాలలు తరలివచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఎస్సీ వర్గీకరణ జరిగితే మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. మాలలంతా రాజకీయాలకు అతీతంగా తరలి వచ్చి బహిరంగ సభ లను విజయవంతం చేయాలని వారు అన్నారు.ఈ బహిరంగ సభకు రాష్ట్రంలో ఉన్న మాల ప్రజా ప్రతినిధులతో పాటు మాల మేధావులతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లు రవి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కూడా పాల్గొంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,యశ్వంత్, బాబు,అరుణ్,రంజిత్ ,గోవర్ధన్,అంజి, కృష్ణ, కేశవులు,భీమయ్య,అంబ నారాయణ,చంద్రమౌళి,రాగున వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపు మేరకు
బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు,: మరియు. ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి అదేశాల మేరకు




మంగపేట // ప్రజాగొంతుక // మంగపేట మండలం లో గ%శీ%పోనిగూడెం (గ్రోమోర్ )దగ్గర

రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి రూ:15వేల రూపాయిలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందికి గురిచేస్తుందని, రైతే రాజు అనీ ఇప్పుడు నిదానాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా 15వేల రూపాయలు ఎగ్గొట్టి రైతులను మోసం చేశారు అన్నారు,పెన్షన్ లో నెలకు 4వేల రూపాయిలు , వికలాంగులకు 6వేల రూపాయిలు, కల్యాణ లక్ష్మి,లక్ష రూపాయల తులం బంగారం,నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, %ూూజూ% తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుంద,%ూూజూ% వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్,మండల నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాస్ చారి, చల్లగురుగుల తిరుపతి ,బుట్టో,%ూ% సెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహరావు, %ూూజూ% డైరెక్టర్, అచ్చ సత్యనారాయణ ,మాజీ మహిళ అధ్యక్షురాలు కాటూరి సుగుణ, దంతానపల్లి నరేందర్,ఇదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, గుడిసెవ నాగేశ్వరావు, యర్రంశెట్టి రామకృష్ణ, సత్యనారాయణ , గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ , తుక్కని శ్రీనివాస్, నూనె లింగయ్య, రావుల రమణ, యాగ్గడి అర్జున్, బాలకృష్ణ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,యూత్ నాయకులు, పిల్లలమర్రి వేణు, గౌని రమేష్, ముప్పారాపు సందీప్,సుంకోజు ప్రశాంత్ , కేక్కం జగదీష్, జానపట్ల విష్ణు,ముగల రాము, కోమరం సందీప్, వంశీ, ప్రశాంత్,మధుకర్ రెడ్డి,భాస్కర్, నర్సిమూర్తి,రేస్ కుమార్, సతీష్, సోషల్ మీడియా వారియర్స్, సాంబయ్య, రాములు, మునిగాల నరేష్, తదితరులు పాలుగోన్నారు

### చిరంజీవి ప్రవస్తిని ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే

# కొప్పుల మహేష్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలోని పీవీఆర్ పంక్షన్ హాల్ లో రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కడెంపల్లి రఘు,తమ్ముడు నారాయణ కూతురు శారి పంక్షన్ కు హాజరై కుమారి ప్రవస్తిని ఆశర్వదించి,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి.ఈ కార్యక్రమంలోకులకచర్ల మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు కేబి రాజు,మాజీ ఎంపీపీ రాజన్న,మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్య గౌడ్, మండల బారాస పార్టీ ప్రదాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య,యం. రాములు గౌడ్,అంజిలయ్య గౌడ్, వి.సత్యనారాయణ గౌడ్, కె.వెంకటయ్య,గండి లక్ష్మణ్,రాములు,శ్రీశైలం, వెంకట్రాములు,రాంచందర్, మాజీ ప్రధాన కార్యదర్శి పెద్ద గుండుమల్ల నర్సిములు,సత్యయ్య, కృష్ణ,బారాస పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వీది వ్యాపారస్తులకు

# జరిమానాలు తప్పవు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 20 :హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా స్టేషన్ ఆఫీసర్ మౌఖిక ఆదేశానుసారం హాలియా పట్టణంలో గల వీధి వ్యాపారస్తులు ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకుంటూ ట్రాఫిక్ అంతరాయం కల్పించుచున్నందున పలుమార్లు వారికి హెచ్చరించిన, పురపాలక సంఘం వారి ఆదేశాలను మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ హాలియా ఆదేశాలను ఖాతరు చేయకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించు చున్నందున వీది వ్యాపారస్తులకు జరిమానాలు విధించనైనది. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై సతీష్ రెడ్డి , పురపాలక సంఘం వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్ ,బిల్ కలెక్టర్ శ్రీశైలం గౌడ్, పోలీస్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# జ్యోత్స్న శివారెడ్డి ని సన్మానించిన

## మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా ఇటీవల నియామకమైన కందాడి జ్యోత్స్న శివారెడ్డి ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్యోత్స్న శివారెడ్డి కి,పిసిసి కార్మిక విభాగం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సుదర్శన్ రెడ్డికి కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వలిగొండలో.రైతుబంధు ఇవ్వాలని

## బిఆర్ఎస్ నిరసన




వలిగొండ అక్టోబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి

రైతులకు రైతుబంధు ఇవ్వాలని వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి . మొగుళ్ళ. శ్రీనివాస్ మాట్లాడుతూ. రైతులకు ఖరీఫ్. లో రైతుబంధు ఇవ్వకపోవడంపై రైతులను నట్టేట ముంచారని వారు మండిపడ్డారు ప్రభుత్వం వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు డేగల పాండు ఐటిపాముల సత్యనారాయణ. పలుసం రాజు. మారయ్య. పబ్బు నరసింహ. పెంటయ్య. ఈ తాప. నరసింహ కలుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:**

మండలంలోని మాణిక్యాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముమ్మాడి రామ్ బ్రహ్మం గారు గత నాలుగు రోజుల క్రితం పరమపదించారు.కాగా వారి కుటుంబానికి గ్రామ బీజేపీ నాయకులు రూపాయలు 14 వేలు ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆర్థిక సహాయం అందించిన వారిలో చౌదరి పెల్లి సతీష్,బండ ఆంజనేయులు,చౌదరపల్లి పాండరి,దూసరి విజయ్ కుమార్,మరి కుక్కల ప్రశాంత్,వడగం రాజేష్ కుమార్,వడగం హరీష్ కుమార్,రాగం బాలరాజు,రాగం బాలు,రాగం భానుచందర్,రాగం ఉపేందర్,ఉచ్చంతల నాగరాజు ఉన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం లోని మితిలా నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి ఫండ్స్ మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, బి వెంకటేష్, శ్రీధర్, ఎండి గఫ్ఫార్ , ఆమీర్, అజయ్, ఆర్కే టౌన్షిప్ కాలనీ వాసులు సంతోష్, వినయ్ కుమార్, ఉదయ్ ఉల్జీ ఉదయ ,భాస్కర్ మేకల వెంకన్న , రంగనాథ్ వెంకటాలపాటి, సతీష్ దేశాయ్ రెడ్డి, శశిధర్, రమేష్ ,నాగరాజు, మురళి వేణు ,శ్రీనివాస్, ధనంజయ్ వలిపీర్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ తెలుగు అసోసియేషన్ హాఫ్

### నేషనల్ అకాడమీ, కల్చరల్ టాలెంట్స్ బుక్ ఆఫ్ రికార్డులో డా. పోతుగంటి వీరాచారి కి స్థానం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఆంధ్ర ప్రదేశ్ లోని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లో 28 ప్రపంచ రికార్డులుసాధించిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ వేదిక ఆధ్వర్యంలో19,20 తేదీలలో బుద్దాల కన్వెన్షన్ లో 24 గంటల 24 నిమిషాల 24 సెకండ్ల నాన్ స్టాప్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రపంచ సాహితీ కళా జాతర పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత,సామాజిక కార్యకర్త డా. పోతుగంటి వీరాచారి పాల్గొని కవిత గానం చేశారు. కార్యక్రమంలో వీరాచారిని అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి చేతుల మీదుగా ప్రపంచ బుక్స్ ఆఫ్ రికార్డు పురస్కార పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.మాదుగుల జార్జ్ కుమార్ శివరాత్రి వెంకన్న, చిట్యాల ఉపేందర్, ఎడ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# నామ ప్రవీణ్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ

## డిసిఎంఎస్ వట్టె జానయ్య యాదవ్



**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**

సూర్యాపేట మున్సిపాలిటి 43 వ వార్డ్ కౌన్సిలర్ నామ అరుణ భర్త జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు నామ ప్రవీణ్ ప్రథమ వర్ధంతిలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ఆయన వెంట మున్సిపల్ కౌన్సిలర్ లింగా నాయక్,పెద్దబోయిన జానకిరాములు,వల్లాల సైదులు,మకట్ లాల్,లింగాల సైదులు,వల్లాల బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

# గ్యార్మీ ఉత్సవాలల్లో కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో గ్యార్మీ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, పరశురామ్ గౌడ్, హుస్సేన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోడెం వంశీ ని అభినందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడి ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ మోడెం వంశీని భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి.రామిరెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ సభ్యులైన వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ని కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ని అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మోడెం వంశి అనే నిరుపేద గిరిజన క్రీడాకారుడు మారుమూల గిరిజన ప్రాంతం నుంచి వెళ్లి ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి, ఇండియాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని పేర్కొనటం జరిగింది.మోడెం వంశీని వచ్చే మార్చ్ లో జరిగే ఇంటర్ కంప్లీట్ చేయటం తో పాటుగా డిగ్రీ కూడా చదివి మంచి ఉద్యోగం సాధించాలనిరాబోయే రోజుల్లో మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రజలు కొరకు నిర్వహించే అవగాహనా కార్యక్రమాలలో వంశీని కూడా ముందుకు రమ్మని ఆహ్వానించారు. ప్రభుత్వం, ప్రజలు, అసోసియేషన్ లు కలగలిపిన సాయం ఉంటే మారుమూల ప్రాంతానికి చెందిన గిరిజన యువకుడు వంశీ అంతర్జాతీయ స్థాయికి ఎలా వెళ్ళాడో, అదే ప్రాంతంలో నివాసంగా వుండే గిరిజనులకు వంశీని ఆదర్శప్రాయంగా అందరికీ పరిచయం చేద్దాంఅని అసోసియేషన్ సభ్యులకు తెలియచేసారు.భవిష్యత్తు లో వంశీ కి ఎలాంటి సాయం కావాలన్నా తనను కలవమని ఈ కార్యక్రమం లో తెలియచేసారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి.వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్. ?

# హమాలీ బ్రతుకులు చాలా దుర్భరమైనవి

ప్రభుత్వాలు విఫలమయ్యాయి – ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు
రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలి కార్మికుల జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



హమాలి కార్మికులు మూటలు మోస్తూ, విపరీతమైన బరువులు ఎత్తుతూ, నిరంతరం కష్టపడుతున్నప్పటికీ వారి జీవన పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, వీరిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలి కార్మికుల జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం రాజేంద్రనగర్‌లోని ఏఆర్ దేవరాజ్ భవన్‌లో కే. రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో 20 లక్షలకు పైగా హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని, సంఘటిత మరియు అసంఘటిత రంగాల్లో వీరికి ఎలాంటి భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి కార్మికుల కష్టం ద్వారా ప్రభుత్వాలు ఆర్థిక దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు.హమాలీ కార్మికుల బ్రతుకులు బాగుపడాలంటే సంఘం పెట్టుకొని, పోరాడాల్సిందేనని, కమ్యూనిస్టులు లేకపోతే వీరి బ్రతుకులు మరింత దుర్భరంగా ఉండేవని ఆయన అన్నారు. కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆయన మండిపడ్డారు.సమావేశంలో హమాలీ కార్మికుల నూతన కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా కె. రామస్వామి, అధ్యక్షుడిగా యాదయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రాజు, ఉప ప్రధాన కార్యదర్శిగా కృష్ణతో సహా 21 మంది సభ్యులతో నూతన కమిటీని పానుగంటి పర్వతాలు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, సక్రు నాయక్, స్వామి తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో మృతి చెందిన ఎలక్ట్రీషియన్ కుటుంబానికి నష్టపరిహారం అందజేత

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ..
.కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పద్మా నగర్ ఫేస్ – 2 లో గత సంవత్సరం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన ఎలక్ట్రిషన్ కార్మికుడి కుటుంబానికి ఆదివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో నష్టపరిహారం అందజేశారు. మెదక్ జిల్లా చేగుంట మండలానికి చెందిన పాండ్యాల రాజా గౌడ్, భార్య నవ్యతో కలిసి బ్రతుకుదెరువు నిమిత్తం నగరానికి వచ్చి కుత్బుల్లాపూర్ లోని పద్మా నగర్ ఫేస్ –2 లో నివాసం ఉంటున్నారు. అయితే ఇంట్లోని గోడలకు కరెంటు సప్లై అవుతుందని ఇంటి యజమాని ఏదులకంటి సురేఖ ద్వారా తెలుసుకున్న రాజా గౌడ్ విద్యుత్ సప్లై ను చెక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై మరణించారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా 5.00 లక్షల రూపాయలను మంజూరు చేయించి ఆదివారం మృతుడు పాండ్యాల రాజా గౌడ్ భార్య నవ్యకు నష్టపరిహారం చెక్కును అందజేశారు.

# మంత్రి జూపల్లి కృష్ణ రావు సమక్షంలో. జిల్లా గ్రంథాలయం చైర్మన్ ప్రమాణ స్వీకారం.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి.
కరుణాకర్. అక్టోబర్ 20.24.








కామారెడ్డి.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారం పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సమక్షంలో కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి. ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో ముఖ్యతిధిగా పాల్గొన జిల్లా ఇంచార్జి ఎక్స్చేంజ్, పర్యటన శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు,ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందని అన్నారుప్రజా పాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో జిల్లాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు కూడా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి,సుభాష్ రెడ్డి తదితరులు కలరు

# కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లలో సూపర్ సిక్స్ హామీలు

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లో ఇచ్చిన హామీలు మరిచింది ప్రచారాలు తప్పా...పనులు లేవు
షాద్ నగర్ బీ ఆర్ ఎస్ ధర్నాలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి విమర్శలుప్రజా గొంతుక /
రంగారెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన బీ ఆర్ ఎస్ ధర్నాలో పాల్గొన్న మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రానికి ఇటీవల వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఒక్క హామీ కూడా ఇవ్వకపోవడాన్ని సిగ్గుచేటుగా పేర్కొన్నారు.ప్రచారాలు మాత్రం జోరుగా కొనసాగుతున్నప్పటికీ, ప్రజలకు ఉపయోగపడే పనులు జరగడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుల విషయమై కాంగ్రెస్ నేతలు స్పందించకపోవడం, లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును అస్సలు ప్రస్తావించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేదని, తులం బంగారం, పింఛన్లు, స్కూటీలు, రుణమాఫీ, మరియు రైతు భరోసా వంటి పథకాలు అమలు కానప్పటికీ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.తదుపరి కాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు.

# హిందూ దేవాలయాలపై దాడులు చేసే వారిని శిక్షించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి
కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ తెలంగాణ రాష్ట్రం లో హిందూ దేవాలయాలపై ఇటీవలి కాలంలో లో వరుసగా జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని పాల్వంచ లో గల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మతోన్మాద జీహాదీ ఉగ్రమూకలు గత నెల రోజులు గా అనేక హిందూ దేవాలయాలపై దాడులు చేయడం జరిగిందనీ అయినా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం ఒక వర్గానికి మద్దతు గా నిలవడమేనని అన్నారు, దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జిల్లా కార్యదర్శి గంగాధరి సిత.మాట్లాడుతూ. కావాలనే విదేశీ తీవ్రవాద శక్తుల ప్రోత్సాహంతో మతోన్మాద శక్తులు హిందూ దేవాలయాలపై దాడులకు తెగబడుతున్నాయనీ,ఇలాంటి రోహిగ్యా, పీ.ఎఫ్.ఐ ఉగ్రవాదులను తక్షణమే కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు చిలుకూరి నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్,జిల్లా సంఘటన కార్యదర్శి చిట్టెంశెట్టి లక్ష్మయ్య,జిల్లా సహ కార్యదర్శి భూక్యా రమేష్, చుంచుపల్లి బజరంగ్దళ్ కార్యకర్తలు భద్రాచలం విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్,మాతృశక్తి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛార్జింగ్ పురుగుల మందు పిచికారీ చేసే పంపులు,సోలార్ ట్రిప్స్ పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



మండలంలోని సింగారం, ఐనోల్ గ్రామాల్లో ఆదివారం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద రైతులకు వ్యవసాయ పరికరాలు ఛార్జింగ్ స్ప్రే పంపులు, చేలో పురుగులు, దోమల నివారణకు సోలార్ ట్రిప్స్ పంపణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి ఫౌండేషన్ డివో లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ అచ్చంపేట మండలాన్ని తమ సంస్థ దత్తత తీసుకోవడం జరిగిందని రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంభించాలని రసాయన ఎరువుల పురుగుల మందులను తగ్గించాలని కోరారు.రైతులకు సబ్సిడీ పై మరిన్ని పరికరాలు అందించుటకు చర్యలు తీసుకుంటామని రైతులందరికితమ సంస్థ సహాయకరిగా ఉంటుందాన్నారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సీ.ఎఫ్ చరణ్, సింగారం ఉమ్మడి గ్రామ పంచాయతీ ట్రైనర్ రవీందర్ లబ్ధిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫలం ఎంతో బలం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



సీతాఫలంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. దీనిలో పోషకాల మెండు.ఈ పండులో విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్ బి6, పొటాషియం,మెగ్నిషియం ఎన్నో ఖనిజాలు, పోషకాలు ఉన్నాయి. ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొందరు సీతాఫలం తినకూడదు.సీతాఫలం ఈ సీజన్‌లో ఎక్కువగా దొరికే పండు. దీనిని చాలా మంది ఇష్టంగా తింటారు.నోటికి తియ్యని రుచి.మెత్తగా ఉండటంతో ఖర్చు ఎక్కువైన సరే దీనిని తినడానికే ఇష్టపడతారు. మామిడి పండు తర్వాత దీనినే మధుర ఫలం అంటారు ప్రజలు. సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు తొక్క, తెల్లటి గుజ్జు, నల్లటి గింజలతోనే చూస్తాం. కానీ చాలా ప్రాంతాల్లో ఇవి ఎరుపు రంగులో కూడా ఉంటాయి. పర్పుల్, పింక్ కలర్‌లో కూడా కనిపిస్తాయి.సీతాఫలంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. దీనిలో పోషకాల మెండు. ఈ పండులో విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్ బి6, పొటాషియం, మెగ్నిషియం ఎన్నో ఖనిజాలు, పోషకాలు ఉన్నాయి. ఈ ఫలంలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి ఎన్నో రోగాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, ఎన్నో పోషకాలు ఉన్న సీతాఫలంని కొందరు తినకూడదు. ఎలాంటి వారు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.సీతాఫలంలో ఉండే పొటాషియం, మెగ్నిషియం బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి. అంతేకాకుండా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. సీతాఫలంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. పండులో ఉండే విటమిన్ బి6 ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇది మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. చర్మ కండరాలు బిగుతుగా ఉండేలా చేస్తాయి. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయి. సీతాఫలంలో ఉండే కారెనాయిక్ యాసిడ్ వాపుల్ని తగ్గిస్తుంది.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో భూములు వేలం పాట

**ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్ 20.24.(కరుణాకర్ ).**



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పద్మాజివాడి సొసైటీ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బాకీ దారుడు జి గోపీనాథ్ గ్రామం భూంపల్లి మండల సదాశివ నగర్ జిల్లా కామారెడ్డి సర్వేనెంబర్ 103/2/1. తండ్రి దత్తరావు సర్వేనెంబర్ 104/2/1/2 / 1 బాకీ పడిన సొమ్ము మొత్తమును రాబట్టకుండా గాను ఈ దిగువ తెలిపిన తనిఖీ చేయబడిన భూములను తెలంగాణ సహకార సంఘాల చట్టంలోని రూల్ 52 ప్రకారం బహిరంగ వేలం ద్వారా విక్రమించడానికి నిర్ణయించి నైనది కావున సదర్ వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు ఈ దిగువ షరతులు మరియు నిబంధనలకు లోబడి పాల్గొనగలరు వేలంతేది సమయం స్థలం తేదీ 22-10-2024 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు భూంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వేలం వేయబడడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ వచ్చి ఈ వేలం పాటలో పాల్గొని కోరుకుంటున్నాం

# సిపిఎం పోరాట ఫలితం బునాది

## గాని కాలువకు 267 కోట్లు విడుదల...




యాదాద్రి భువనగిరి అక్టోబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి

బునాది కాలువకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం వెనుక సిపిఎం చేసిన దశాబ్దాల పోరాట ఫలితమేనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడు 2006 నుండి కాలువకు సరైనా నిధులు లేక కాలువ పనులు పూర్తి చేయలేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం 267 కోట్ల నిధులు విడుదల చేయడం హర్షనీయం కానీ ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలని లేవలింగ్స్ ను సక్రమంగా నిర్వహించాలని పనులల్లో ప్రభుత్వం పర్యవేక్షణ నిరంతరం ఉండాలని చివరి గ్రామాల వరకు నిరందించాలని డిమాండ్ చేసారు

# నాడు పోలీస్ నేడు టీచర్

**ప్రజాగొంతుక. కామారెడ్డి /మాచారెడ్డి. ప్రతినిధి. (కరుణాకర్ )20.24.**

ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో ఎస్జీటీగా ఉద్యోగం సాధించిన మహిళా కానిస్టేబుల్ సౌజన్య, ఓవైపు పోలీస్ ఉద్యోగం చేస్తూ డీఎస్సీ ప్రిపేరై ఉద్యోగం సాధించినందుకు స్థానిక పోలీస్ స్టేషన్ మాచారెడ్డి లో సన్మానం చేసి వీడ్కోలు చేయడం జరిగింది. ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో సాధిస్తే ఏదైనా సాధ్యం కానిది ఉండదు అని పోలీసుల విధులు నిర్వహిస్తూ టీచరుగా మరో ఉద్యోగాన్ని సాదించినందుకు సౌజన్యను అభినందించారు

# బంగారం నగదు ఎత్తుకెళ్లిన దొంగలు.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 20:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కుల గ్రామంలో తాళం వేసినఇంట్లో చోరీ జరిగింది. గత రాత్రి గుర్తుతెలియని దుండగులు కొడకాంచి శంకర్ గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో తాళాలు ధ్వంసం చేసి లోనికి చొరబడి చోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న రూపాయలు ఒక లక్ష యాభై వేలు నగదు, రెండు తులాల బంగారం ఆభరణాలు చోరీకి గురైనట్టు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.స్థానిక శివంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# బంకుమీది వారసుల పుట్టు పంచ కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ చిన్నంబావి ప్రతినిధి అక్టోబర్ 20:-





చిన్నంబాయి మండలం కొప్పునూర్ గ్రామానికి చెందిన బ%శీ%కుమీది నరసింహారెడ్డి, అరుణమ్మ ల పిలుపు మేరకు బంకుమీది లోకేష్,శృతి దంపతుల కుమారులు ధర్మక్ రెడ్డి, నిఖాన్స్ రెడ్డి ల పుట్టు పంచ కార్యక్రమం ఆదివారం నాగర్ కర్నూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వైభవ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ సర్పంచ్ నంది కౌసల్య, బిచ్చుపల్లి యాదవ్, పెరుమాళ్ళ శ్రీనివాస్, యుగంధర్, క్రాంతి,నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్కులు కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్





మధిర నియోజకవర్గ కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీ లో ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన ఎమ్మార్పీఎస్ నాయకులు గద్దల వెంకటేశ్వరరావు (అక్కులు)(%వీ=ూ% సీనియర్ నాయకులు) కుటుంబాన్ని వారి స్వగృహం ఖమ్మం నందు మాన్యశ్రీ మంద కృష్ణ పరామర్శించి అక్కులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మరియు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు వ్యక్తికి గాయాలు.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడుపల్లి నాగేశ్వరరావు తన వ్యవసాయ భూమిలో కూలీలతో పత్తి తీయిస్తుండగా ఆదివారం కురిసిన అకాల వర్షానికి ఒక్కసారిగా మెరుపులతో సమీప ప్రాంతంలో పిడుగు పడింది. దీంతో నాగేశ్వరావు అక్కడికక్కడే కుప్పకూలి స్పృహ కోల్పోయాడు. వ్యవసాయ కూలీలు గ్రామస్తులకి సమాచారం అందించడంతో ప్రధమ చికిత్స అందించి ఆటోలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆర్టీఐ రక్షక్ చౌటుప్పల్ మండల ఆర్గనైజర్ గా సీహెచ్.లింగస్వామి



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం డి. నాగవరం గ్రామానికి చెందిన చీమర్ల లింగస్వామిని ఆర్టీఐ రక్షక్ చౌటుప్పల్ మండల ఆర్గనైజర్ గా ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ రాష్ట్ర కార్యాలయంలో నియామకం చేయడం జరిగింది.

సమాచార హక్కు చట్టం గురుంచి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సభ్యులు కృషి చేయాలన్నారు. త్వరలో సమాచార హక్కు అవగాహన కార్యక్రమాలు మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోశనగరి యాదయ్య, జిన్నమోని బుగ్గరాములు, ఐలయ్య, తదితరులు హాజరయ్యారు.

# సహజ యోగ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



యాదాద్రి భువనగిరి అక్టోబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ,రామన్నపేట, తుమ్మలగూడెం,ప్రభుత్వ పాఠశాలలో ఆవరణలో రెండు రోజుల పాటు సహజ యోగ ధ్యానాన్ని నిర్వహించామని, అదే తరహాలో పరమ పూజ్య మాతాజీ నిర్మల దేవి అనుగ్రహంతో సహజ యోగ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పరమ పూజ్య మాతాజీ నిర్మల దేవి అనుగ్రహంతో సహజ యోగ ధ్యాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,సహజ యోగ ధ్యానంలోని మనిషి శక్తిని మేల్కొని శిరస్సు పైబాగమునకు ప్రయాణించినప్పుడు మన ఆలోచన రహిత స్థితిని పొంది మానసిక ప్రశాంతతను పొందుతామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అందరికీ సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత పొందడానికి,ఈ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్డినేటర్ వెంకటేష్,నవీన్,టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు






# హిందూ దేవుళ్ళంటే చులకనా..

## కంచఅంజి బిజెపిపట్టణ అధ్యక్షుడు

సికింద్రాబాద్ కమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయం వద్ద హిందూ భక్తులపై పోలీసుల లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాం. భక్తుల రక్తం కళ్ళ చుసిన పాపం ఊరికే పోదు. అమ్మవారిని కాళ్లతో తన్ని అవమానించిన వ్యక్తి వెనుక ఉన్నది ఎవరో ఇప్పటివరకు ప్రకటించని ప్రభుత్వం, తలలు పగిలేలా పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించడం హిందువులంటే హిందూ దేవుళ్లంటే ఎందుకు ఇంత చులకనా అని బిజెపి పట్టణ అధ్యక్షులు కంచ అంజి సుభాష్ చౌరస్తాలో నిరసన కార్యక్రమంలో ఆయన అన్నారు. పెబ్బేర్ సుభాష్ చౌరస్తాలొ హిందు వాహిని ఆధ్వర్యంలో హిందువులపై హైదరాబాదులో హిందూ భక్తులపై పోలీసుల లాఠీచార్జి తీవ్రంగా ఖండిస్తూ హిందువు వాహిని హిందూ జాగృతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని జిల్లా యువ ప్రముఖ చింతకాయల సురేష్,రవితేజ నాయుడు, రాకేష్ కుమార్ గౌడ్,చందు నాయుడు,నవీన్,నరేష్, మల్లేష్,గౌని వేమారెడ్డి, ఆర్టిస్టు వేణు,కార్యకర్తలు పాల్గొన్నారు.హిందు వాహిని,హిందూ జాగృతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి

### ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రైతులకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా ఏమాయ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు నిరసనగా ఈ రోజు నెక్కొండ మండల కేంద్రము లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంఈ సందర్భంగా నెక్కొండ మండల నాయకులు మాట్లాడుతూ నెలలుగా రైతు భరోసా పై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపిందని ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు చేస్తుంది కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారురైతు పెట్టుబడి సాయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన రైతుల నెత్తిన కాంగ్రెస్ సర్కార్ పిడుగు వేశారు వానాకాలం పంట సీజన్ పూర్తయ్యాక నైన రైతు భరోసా ఇవ్వడం లేదని రైతన్నల కడుపు కొట్టారని ఈ సందర్భంగా రైతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారుఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ, సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు యువత రైతులు, పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

# గురు పురస్కార అవార్డు అందుకున్న బొబ్బిళ్ళ మురళి

### ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




మహా శాస్త్ర సేవా సంఘం హైదరాబాద్ వారు మణికంఠ ఫంక్షన్ హాల్ ఉప్పల్ హైదరాబాదులో ఏర్పాటుచేసిన గురు పురస్కారం ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఆదివారం నాడు గురు పురస్కారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన గురు స్వామి అయ్యప్ప స్వామి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బొబ్బిళ్ళ మురళి కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహా శాస్త్ర సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ సూదగాని రాజు గురుస్వామి మరియు వారి ట్రస్ట్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అతిధులుగా కేరళ నుండి శ్రీ నాయర్ పొట్టి తంత్రి మరియు నరసింహ తండ్రి రాజు దేశ్ పాండే గురుస్వామి అఖిలభాతయ ప్రత్యక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు, కేశవులు గురుస్వామి చేతుల మీదుగా ఈ గురు పురస్కార అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గురు స్వాములు మాట్లాడుతూ ఈ సంవత్సరం శబరిమల కేరళలో ఏర్పాట్ల గురించి ప్రతి సంవత్సరం శబరిమలకు వెళ్లే భక్తుల్లో 70% తెలుగు వాళ్లే ఉంటున్నారు కాబట్టి అక్కడ యాత్రికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు శబరిమల వారు భక్తులకు దర్శనం మరియు వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా శబరిమలకే దీక్ష చేసి వెళ్లే అయ్యప్ప భక్తులు స్వామి వారికి ప్రధానంగా నెయ్యాభిషేకం చేస్తాం కాబట్టి నాణ్యమైన నెయ్యిని ఇరుముడి టెంకాయలు నిప్పుకొని స్వామివారికి అభిషేకం జరిగే విధంగా తగు జాగ్రత్తలు భక్తులు తీసుకోవాలని గురుస్వాములు కోరారు ఈ సంవత్సరం కూడా శబరిమలకు రద్దీ బాగా ఎక్కువ ఉంటుందని శబరిమలలో దేవాలయ కమిటీ వారు పెద్ద వయసు వారికి చిన్న పిల్లలకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి ఘర్షణ సౌకర్యం ఏర్పాటు చేయాలని గురుస్వాములు కోరారు ఈ సందర్భంగా బొబ్బిళ్ళమురళీ గురుస్వామి మాట్లాడుతూ గురు పురస్కారం తీసుకున్న నాకు మరింత బాధ్యతగా పెరిగిందని సందర్భంగా నాకు ఈ గురు పురస్కారం ఇచ్చినటువంటి మహాశాస్త్ర ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహా శాస్త్ర సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ సూదగాని రాజు మరియు ట్రస్ట్ సభ్యులు గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముడుతదె

### పెబ్బేర్ సుభాష్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన బీఆర్ఎస్ నాయకులు
### సుభాష్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



ఓట్ల కోసం మాటిచ్చింద్రు.. బరాబర్ రుణమాఫీ చేయాలని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు రైతుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని రైతుల ఉసురు ముడుతుందని టిఆర్ఎస్ నాయకులు సుభాష్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి దిష్టిబొమ్మను దగ్నం చేసింద్రు టిఆర్ఎస్ నాయకులు నిరసనలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ దేవుళ్ళ మీద ఒట్లు వేసి ఓట్లు అడిగిన సీఎం రేవంత్ రెడ్డికి రైతు రుణమాఫీపై ద్యాస లేదు సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్టు వేస్తే దేవుళ్లే భయపడుతున్నారు ఇంత దివాలకోరు,దగాకోరు ప్రభుత్వాని ఎక్కడా చూడలేదు రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలయ్యే వరకు నిరసనలు, ఆందోళనలు తప్పవుప్రజలకు ఇచ్చిన హామీలను ఎగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం పచ్చ అబద్ధాలు చెబుతూ, ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందే తప్పా, ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ,వైస్ చైర్మన్ కర్రేస్వామి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పెబ్బేర్ సుభాష్ చౌరస్తాలో ముందు రైతు భరోసాని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో చేపట్టారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిన్నఎల్లారెడ్డి, పార్వతి,గోపిబాబు,మాజీజడ్పిటిసి పద్మ వెంకటేష్,బి ఆర్ఎస్ నాయకులు హరి శంకర్ నాయుడు,మేకల ఎల్లయ్య,యాదగిరి రాజశేఖర్,వేణుగోపాల్ రెడ్డి, సందీప్ రెడ్డి,పాతపల్లి వెంకటయ్య,వెంకటస్వామి, బిచ్చన్న, చంద్రాయుడు, కృష్ణ,మాజీ సర్పంచ్ అరుణ మధు జూదంవెంకటేష్,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన

### పాల్గొననున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ ప్రొసెసర్ కోదండరాం


ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



తేదీ: నేడు (21.10.2024)సమయం: ఉదయం 10:00 గంటలుస్థానం: షాద్ నగర్ పట్టణం, ప్రభుత్వ జూనియర్ కళాశాలఅంచనా వ్యయం:8-10 కోట్ల రూపాయల,ఆయోజకులు:షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్సీ ప్రొసెసర్ కోదండరాం,అన్ని పార్టీల నాయకులు, పుర ప్రముఖులుప్రత్యేక సమాచారం:ఈ కార్యక్రమానికి సంబంధించి పత్రికా ప్రకటనలో, షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, మేధావులు, పుర ప్రముఖులు, పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనగలరు అని పేర్కొనబడింది.

# ఉద్యమ నాయకుడు. కృష్ణాజివాడి రాజీవ్ కుమార్ ను తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా నియమకాం.

### ప్రజాగొంతుక. కామారెడ్డి./సదశివనగర్ ప్రతినిధి. అక్టోబర్. 20.24.కరుణాకర్ ఉద్యమ నాయకుడు. కృష్ణాజివాడి రాజీవ్ కుమార్ ను తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించారు



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఉద్యమ నాయకుడిగా రాజీవ్ కుమార్ ను నియమించడం జరిగిందిఎల్లారెడ్డి ప్రజాసేవకుడు, నిరంతర శ్రామికుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా ఎమ్మెల్యే అనుచరుడు, పార్టి బలోపేతానికి కృషి చేసిన క్రిష్ణాజివాడి గ్రామానికి చెందిన రాజీవ్ కుమార్ ను నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ, పార్టీ యువజన విభాగం, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా గత ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థి ,యువత ఉపాధి కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జిల్లావ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసిన నేపద్యం ఉన్న నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ కి మండల అధ్యక్షులు జూకంటి వెంకట్ రెడ్డి కి ఇతర సీనియర్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే అవకాశాలు కల్పిస్తారు అనడానికి ఇదే నిదర్శనమని, పార్టీ బలోపేతానికి ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు పోవడంలో ముందుంటానని తెలిపారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఉద్యమ నాయకుడిగా రాజీవ్ కుమార్ ను నియమించడం జరిగిందిఎల్లారెడ్డి ప్రజాసేవకుడు, నిరంతర శ్రామికుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా ఎమ్మెల్యే అనుచరుడు, పార్టి బలోపేతానికి కృషి చేసిన క్రిష్ణాజివాడి గ్రామానికి చెందిన రాజీవ్ కుమార్ ను నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ, పార్టీ యువజన విభాగం, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా గత ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థి ,యువత ఉపాధి కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జిల్లావ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసిన నేపద్యం ఉన్న నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ కి మండల అధ్యక్షులు జూకంటి వెంకట్ రెడ్డి కి ఇతర సీనియర్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే అవకాశాలు కల్పిస్తారు అనడానికి ఇదే నిదర్శనమని, పార్టీ బలోపేతానికి ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు పోవడంలో ముందుంటానని తెలిపారు.

# బీఆర్ఎస్ ధర్నాపై రాంప్రసాద్ గౌడ్ హాట్ కామెంట్స్

### ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయంలో ఫెయిల్ అయ్యిందంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం ఆ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్న విషయం తెలిసిందే.అయితే బీఆర్ఎస్ చేస్తున్న ఈ ధర్నాపై కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రైతుబంధు పేరుతో అన్ని పథకాలు అటకెక్కించారని మండి పడ్డారు. పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఎటు చూసినా దోపిడేనని, అందుకే ప్రజలు తమకు అధికారం కట్టబెట్టరాని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. అధికారం కోల్పోయాక ఇప్పుడు రైతుల తరుపున ధర్నాలు అంటూ సిగ్గులేకుండా నాటకాలు ఆడుతున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఫైర్ అయ్యారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రజల్లో తమ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అని ఇలా అబద్దపు ప్రచారాలకు కేటీఆర్ తెరలేపారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తీర్చిదిద్దబడుతుంది

మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి. ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




సుదీర్ఘకాలం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాల నందు పనిచేసి బదిలీ ప్రక్రియలో భాగంగా ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మధిర రూరల్ ఎస్ఐ బి లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తీర్చిదిద్దబడుతుందని తెలిపారు. మాజీ సర్పంచ్ నిడమనూరు సంధ్య మాట్లాడుతూ చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన నాలుగు ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేసి, అట్టి పోస్టులను భర్తీ చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక మరియు విద్యుత్ శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్కకిగ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బదిలీ అయిన వూట్ల శంకర్రావు, మల్లెల శ్రీనివాస్, వూట్ల రాధాకృష్ణ, మాచారపు కళావతి, కుర్రకోపు సుజాతలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య, విశ్రాంత ఉపాధ్యాయులు రావిరాల లక్ష్మణరావు, మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ బండారు మల్లికార్జునరావు నిడమానూరు వెంకటేశ్వరరావు జానపాటి పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మారుస్తా

## క్లబ్‌లో రాజకీయాలకు తావులేదు

ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి డబల్ షటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




సూర్యాపేట పబ్లిక్ క్లబ్ లో ఎస్ఎస్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహదపడతాయని పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మార్చి అభివృద్ధికి సహకరిస్తానని, పబ్లిక్ క్లబ్ లో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని క్లబ్బును ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. సూర్యాపేట లో క్రీడా మైదానాలు నిర్మాణం చేస్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం లో రాజకీయాలకు తావు లేదని, అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, పూర్వ పబ్లిక్ క్లబ్ కార్యదర్శి నూకల సుదర్శన్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, పబ్లిక్ క్లబ్ ఈసీ సభ్యులు పోలేబొయిన నర్సయ్య యాదవ్, గవ్వా కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలీ,నాయకులు వీరన్న నాయక్, పోలగాని బాలు గౌడ్, చిలుముల సునీల్ రెడ్డి, కుందమల్ల శేఖరచ నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, ఎస్ ఎస్ స్పోర్ట్స్ నిర్వాహకులు ఫరీద్, రామ్మోహన్ చారి, లక్ష్మణ్, శంకర్, లక్ష్మినారాయణ, శివాజి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సాయం ఒక ఎకరానికి 10000 రూపాయలు సరిపోవు మేము అధికారంలోకి వస్తే 15000 ఇస్తామని వరి ధాన్యానికి కింటాలుకు 500 రూపాయల మద్దతు ధర ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కమిటీల విచారణ పేర్లతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు ,ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి డి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, కౌన్సిలర్ శిరీష పరమేష్ మున్సిపాలిటీ కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్ నాయకులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి మునుకుంట్ల నరసింహ గౌడ్ గంగదేవి రమేష్ బాబు రమణ గోని రఘు బండి నరసింహ బాతరాజు యాదయ్య ,ముర్షద్, లింగస్వామి ,రాజు ,నీల శేఖర్, పిన్నింటి శ్రీధర్ రెడ్డి ,కరెంటు భాస్కర్ నాయక్ , ఆకాశ్ రెడ్డి, జానీ ,దోర్నాల నరేష్ ,బండ శ్రీకాంత్ యాదవ్ తూర్పుంటి యాదయ్య ,బూడిద ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు రైతులు కరువు


అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రేణయ్య ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర వ్యాప్తంగా వానకాలం రైతుబంధు వేయలేదని ధర్నా చేయమని ఆదేశిస్తే ప్రతి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రమే పాల్గొన్ని రైతులు ఎవరు పాల్గొనలేదు దీనితో ఆ నిరసన ధర్నా నవ్వుల పాలు అయిందని అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రేణయ్య,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ అన్నారు.ఆదివారం అమ్రాబాద్ మండల కేంద్రంలో లెక్కల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బీఅర్ఎస్ నాయకులు భూములను కబ్జాలు చేసుకుని వందల ఎకరాలకు రైతుబంధు పేరుతో ప్రభుత్వ సొమ్మును లూటీ చేసి గుట్టలకు రోడ్లకు అజ్ఞాత భూములకు రైతుబంధు తీసుకొని కేవలం బిఆర్ఎస్ నాయకులు లబ్ధి పొందారని అన్నిటిని సరి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వే చేయించి అసలైన రైతులు ఎవరైతే ఉన్నారో వారికే రైతుబంధు వేయడానికి కొంత సమయం తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల హామీలు ఎకరాకు 15000 చొప్పున డిసెంబర్ నెలాఖరు వరకు ప్రజా ప్రభుత్వం అందరికీ రైతుబంధు అందిస్తుందని వారు అన్నారు. కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న ఉద్దేశంతో రైతులను రెచ్చగొట్టి మాట్లాడం సరైనది కాదని వారు అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో గత ఎన్నికల సమయంలో ఏదైతే మాట ఇచ్చారో మాట తప్పకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేశారు.రానున్న రోజుల్లో కేటీఆర్ ఇదే విధంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని వారు స్పష్టం చేశారు.పది సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేని మీరు రుణమాఫీ గురించి రైతుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంబ నారాయణ, సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఖైరత్, ప్రధాన కార్యదర్శిలు మండలి శివ, జక్క రామాంజనేయులు, టౌన్ అధ్యక్షులు ఎండి నిరంజన్, నరహరి, శేఖర్,బాలు, ఆంజనేయులు,రజిని,కృష్ణయ్య, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణిని సన్మానించిన ఎమ్మెల్యే .......

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముకుంద రెడ్డి అరుణ దంపతుల కుమార్తె శ్రావణి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పబ్లిక్ హెల్త్ సెక్టార్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించుకుంది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం వనపర్తి లోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శ్రావణిని అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు కుటుంబ పరిస్థితులను సమన్వయం చేసుకుంటూనే ఓపెన్ క్యాటగిరిలో ప్రభుత్వ ఉద్యోగం ను సాధించడం అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యే శ్రావణిని ప్రశంసించారు ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి, కుటుంబ సభ్యులు కరుణాకర్ రెడ్డి ఆనందలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం..

78 యూనిట్ల రక్త సేకరణ..
రక్తదానంలో కామారెడ్డి జిల్లా తెలంగాణకే ఆదర్శం...
ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. (కరుణాకర్ )అక్టోబర్. 20.24




తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో కర్షక్ బిఎడ్ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయ్యిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు పదివేలకు పైగా ఉన్నారని అలాంటి చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉందని ఇటీవల కాలంలో రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు లేకపోవడంతో చిన్నారులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సూచనల మేరకు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని,ఈ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న రక్తదాతలు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం జరిగిందని రక్తదానం చేసిన రక్తదాతలకు,సహకరించిన కళాశాలల యజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటివరకు 4000 వేల యూనిట్లపైగా రక్తాన్ని తలసేమియా చిన్నారులకు అందజేసి దేశంలోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కామారెడ్డి రక్తదాతల సమూహానికి,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) లకుచోటు దక్కడం జరిగిందని ఈ విజయానికి కారణం రక్తదాతలు,మీడియా ప్రతినిధులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,కిరణ్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,ఆర్కే విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి,శ్రీ ఆర్యభట్ట విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు చంద్రశేఖర్,ప్రిన్సిపాల్ దత్తాద్రి,సత్యనారాయణ హనుమంతరావు,విజయ్ కుమార్, నరేందర్ గౌడ్,రక్తదాతలు నిశాంత్ రెడ్డి,అంజల్ రెడ్డి, సాయికుమార్,శ్రీనివాస్ లు పాల్గొనడం జరిగింది.




# సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలతో హెూరెత్తిన బోనకల్

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్.రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బోనకల్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం.అధికారం కోసం రైతు భరోసా ఎకరానికి రూ 15,000 ఇస్తామని మాయ మాటలు చెప్పి తీరా గద్దెనెక్కక రైతు భరోసాను పక్కనబెట్టి రోజుకో మాట మాట్లడుతూ రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్.బీఆర్ఎస్ పార్టీ మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ. రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలపై ప్రభుత్వం పై నమ్మకం పోయింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమం లో బోనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మోదుగు నాగేశ్వరరావు, మండల నాయకులు కొనకంచి నాగరాజు, తన్నీరు పుల్లారావు, కోటపర్తి రామారావు, కంచర్ల బాబు,పార ప్రసాదు, బాల్ బోయిన కోటేశ్వరరావు (చంటి), యూత్ నాయకులు నజీర్,రేగల వీరయ్య, మరియు రైతు సంఘాల నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

మూటపెల్లి గ్రామంలో మసీదు దుబ్బయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడం వలన ఇట్టి విషయం తెలుసుకున్న జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ బృందం వారి కుమారులు అయినటువంటి మసీదు రమేష్ మరియు రాజేష్ లకు 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మూటపెల్లి జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ బృందం సభ్యులందరూపాల్గొనడం జరిగింది.

# ఎస్బిఐ చైర్మన్ కు ఘన సన్మానం

వాసవి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ....... వనపర్తి జిల్లా ప్రజా గొంతుక



ఆర్యవైశ్య ముద్దుబిడ్డ చల్లా శ్రీనివాస్ గుప్తా ఎస్బిఐ చైర్మన్ గా పదవి పొందిన తరువాత మొదటిసారిగా వనపర్తికి విచ్చేసిన సందర్భంగా వారికి టీజీ వెంకటేష్ తరపున శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో ఆయనకు పూలమాల శాలువా సో ఘనంగా సన్మానం ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ మానవపాడు మండలంలో ఇదివరకు పేరు ప్రఖ్యాతులుగారించిన సురవరం ప్రతాపరెడ్డి మొదటి వ్యక్తి కాగా ఎస్బిఐ చైర్మన్గా పోతులపాడు గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాస గుప్తా ఎస్బిఐ చైర్మన్ గా నియమితులు కావడం మానవపాడు మండలం చేసుకున్న అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సిఏ ఫోరం అధ్యక్షులు కలిమిచర్ల విజయ్ కుమార్, చల్లా విజయ్ కుమార్, అనంత వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో డిసెంబర్ 22న

## గిరిజన శక్తి 8వ వార్షికోత్సవ మహాసభ

గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



హైదరాబాదులోనీ గిరిజన విద్యుత్ భవన్ లో గిరిజన శక్తి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు, అన్ని జిల్లాల నాయకులు పాల్గొనడం జరిగింది. హైదరాబాదులో డిసెంబరు 22న గిరిజన శక్తి 8వ వార్షికోత్సవ మహాసభ నిర్వహించబోతున్నామని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ప్రకటించారు.గిరిజన హక్కుల సాధనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు.

# ఎట్టకేల్లకు స్పందించిన బిజెపి కిషన్ రెడ్డి.

**ప్రజా గొంతుక న్యూస్, డిస్క్ అక్టోబర్ 20 :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎడుముల రేవంత్ రెడ్డి హిందూ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. హిందూ పండుగలు అనేకమంది పై అక్రమ కేసులు పెట్టారని ఆయన అన్నారు. సికింద్రాబాద్ అమ్మవారి ఆలయ ఘటనపై నిరసన చేస్తున్న వారిపై లాఠీచార్జికు సీఎం ఆదేశించారని దుయ్యబట్టారు. ప్రస్తుతం ఆయన మరో వర్గాన్ని బుజ్జగించే ప్రయత్నంలో చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# బాధితునికి ఎల్ ఓ సి అందజేత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 20:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన మంగలి బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో నిమ్స్ హాస్పిటల్లో మెరుగైన వైద్య చికిత్సాల కోసం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ వో సీని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రావుల రాజిరెడ్డి, శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మెన్ చింతల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మరియు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..




ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని కొప్పోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా జూనియర్ ఖో ఖోబాలబాలికల జట్ల ఎంపిక పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాధవి జగదీశ్వర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ మాట్లాడుతూ మండలంలో జిల్లాస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించిన తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఖోఖోసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ,మండల విద్యాధికారి నోముల యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటేపల్లి రాధాకృష్ణ (పంతులు), బొమ్ము శ్రీనివాస్ యాదవ్, ఆవుల వెంకన్న యాదవ్, అయితే గోని శంకర్ , బలుగూరి నగేష్ గౌడ్, కస్తూరి సురేష్, సింగం ప్రవీణ్, బి నగేష్, కె రమేష్ ,పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు ఎండి గౌస్ మొహినుద్దీన్, పాఠశాల చైర్మన్ లక్ష్మమ్మ ,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్

## గౌడ్ ని కలిసిన వెల్లపూరి కర్ణాకర్ రావు..




ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపొడు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు గా నియమితులైన ఏమ్మెల్సీ, మహేష్ కుమార్ గౌడ్ ని వికేఆర్ కన్స్ట్రక్షన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెల్గపూరి కర్ణాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటన వివరాలు

వలిగొండ అక్టోబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం భువనగిరి శాసనసభ్యులు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి వద్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు పైల్వాన్ పురం మధ్యాహ్నం 2 గంటలకు. రెడ్ల రేపాక 2.30 నిమిషాలకు. సుంకిశాల.3. గంటలకు. పులిగిల్ల 3 గంటల 30 నిమిషాలకు.. కీర్చుపల్లి 4 గంటలకు. . మొగిలి పాక 4. గంటల 30 నిమిషాలకు. వెలువర్తి 5 గంటలకు..ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని వలిగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు


# రిపోర్టర్ కుటుంబానికి భరోసా



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించినారు,వారి కుటుంబానికి అండగా ఉంటాము పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం తిర్మలపూర్ గ్రామంలో ప్రజా టైమ్స్ జర్నలిస్ట్ పొగులా రాములు గౌడ్ యాక్సిడెంట్ తో మరణించినారు.ఈ విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం ద్రుష్టికి తీసుకోని వెళ్లి వాటిని పరిష్కారం పొందేలా ఒక రిపోర్టర్ గా ఉండే రాములు అకాల మరణం చెందడం బాధ కరం అన్నారు.నేను ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటానని,కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కులకచర్ల మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు కేబి రాజు,తిర్మలపూర్ బారాస పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాములు గౌడ్,మాజీ ఎంపీటీసీ అంజిలయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ వార్ల సత్యనారాయణ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కె.వెంకటయ్య,మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సింలు,బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# అయ్యా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గారు మాకు న్యాయం చేయండి,భూమి కోల్పోయిన ఓ దళిత బాధితుడి ఆవేదన.



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు ఆక్టోబర్ 20: ములుగు జిల్లా, కాసిందేవిపేట గ్రామంనకు చెందిన కవ్వంపల్లి స్వప్న, వైఫ్ ఆఫ్. అనిల్ కుమార్, మా అమ్మవాళ్ళు పసుపు కుంకుమల కింద సర్వే నెంబర్ 348 గల ఎకరం భూమిలో మాకు 26 గుంటలు గిఫ్ట్ కింద ఇవ్వనైనది. ఇట్టి భూమిని ప్రభుత్వం వారు ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా అక్రమంగా లాక్కొని, అందులో బండారుపల్లి గ్రామం నందు జిసిసి పెట్రోల్ బంకును నిర్మించినారు. ఇట్టి విషయం గురించి గత కలెక్టర్ గారికి, పలు మార్లు గ్రీవెన్స్ లో విన్నవించుకోగా, మీకు ఉద్యోగము, ఫ్లాటు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు న్యాయం చేయలేదు. ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి, అధికారులు వస్తున్నారు పోతున్నారు కానీ, మాకు న్యాయం చేయడం లేదు. కావున మా యందు దయతలచి మాకు ఫ్లాటు, ఉద్యోగం ఇప్పించి మాకు న్యాయం చేసి, మా కుటుంబాన్ని ఆదుకోగలరని మేము వేడుకుంటున్నాము.

# ఘనంగా జాన్ డ్యూయీ జయంతి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు నల్గొండ

పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్లో ప్రొఫెసర్ జాన్ డ్యూయీ యొక్క 165 వ జయంతిని ధర్మా టీచర్స్ యూనియన్ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కన్వీనర్ బొంగరాల నాగయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురువైన జాన్ డ్యూయీ అన్ని వర్గాలకు విద్య ను అందించాలని, ప్రజాస్వామీకరించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన తన వ్యాసంలో ప్రస్తావించారని తెలియజేశారు. భారత దేశంలో అలాంటి విద్యా విధానం అమలు కావట్లేదని దీనివలన ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వివరించారు. కావున భారతదేశంలో విద్యను ప్రజాస్వామికరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పేర్ల వెంకటేశ్వర్లు పి ఎస్ ఆర్ డేవిడ్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధును(రైతుభరోసాను) వెంటనేవిడుదల చెయ్యాలి.

## బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్ కుమార్.

**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.**





రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల(ఖరీఫ్ సీజన్ రైతుభరోసాను)ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగాభారాస,కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారంనజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నీ అంబేద్కర్ విగ్రహం దగ్గరనిరసనకార్యక్రమం చేపట్టారు.ఈ, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ ఎస్,పార్టీరాష్ట్రనాయకుడు డా.కురువ విజయ్ కుమార్ హాజరయ్యారుఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ,సార్వత్రికఎన్నికలసమరంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ లో కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు రూ10,000 లు మాత్రమే ఇస్తున్నాడనీ కాంగ్రెస్,పార్టీఅధికారంలోకి వస్తే రూ15,000/- ల రూపాయలు (రైతు బరోసా)పేరుతోఇస్తామని అదేవిధంగా ఒకే సారి రూ(2),లక్షలరైతురుణమాఫీ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగాన్నినట్టేటముంచే కుట్ర చేస్తున్నాడు. అందులో భాగంగానే నిన్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,ఈసంవత్సరంరైతుబంధు(ఖరీఫ్ సీజన్ లో) ఉండదని చెప్పడం అంటే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఏవిధంగామోసంచేస్తున్నారోఅర్థంచేసుకోవాలనిఆయనవిమర్శించారుఅదేవిధంగాకౌలురైతులకు ప్రతి సంవత్సరం ప్రతిఎకరాకురూ15,000 లరూపాయలనుఇస్తామని చెప్పి ఇప్పటివరకు అతిలేదు గతి లేదని ఆయన విమర్శించారు.అదేవిధంగా భూమి లేని ఉపాదిహామీరైతుకూలీలకుఏడాదికిరూ12,000/-రూపాయలుఇస్తామని చెప్పిపేదవారినిఈకాంగ్రెస్,ప్రభుత్వంమోసంచేసిందనీడాక్టర్.విజయకుమార్ విమర్శించారు.వరికి క్వింటాలుకు రూ 500/- రూపాయలబోనస్ఇస్తామనిచెప్పి,ఇప్పటివరకుఇవ్వలేదనీఆయనవిమర్శించారు.

స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ గుర్తుమీద మాజీముఖ్యమంత్రి(కేసీఆర్)దయతోగెలిచిపార్టీకివెన్నుపోటు పొడిచి రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి బొక్కలకుఆశపడికాంగ్రెస్,పార్టీలోచేరి,పైకిమాత్రంగద్వాలనియోజకవర్గఅభివృద్ధికి పార్టీ మా రానుఅనిఅంటున్నాడ నీ, వీరు పార్టీ మారి (3) నెలలు అయ్యింది కానీ ఇప్పటివరకుఒక్కటంటే ఒక్క అభివృద్ధి (జిఓ) తేలేని అసమర్థుడని డాక్టర్ విజయకుమార్ ఘాటుగావిమర్శించారు.తన పెండిగ్ కాంట్రాక్టు బిల్లులు, బూదోపిడీల కోరకే పార్టీ మారాడని ఈ,సందర్భంగా కురువ విజయ్,కుమార్,ఘాటుగావిమర్శించాడు.

ఈసీజన్,రైతుబరోసాను (పెట్టుబడి సాయాన్ని) వెంటనేవిడుదలచేయాలని,ప్రతిరైతుకుసంపూర్ణ,రైతురుణమాఫీచేయాలని, వరికి రూ500 ల రూపాయల బోనస్ ను వెంటనే ఇవ్వాలని,పత్తి రైతులకు ఎమ్మెస్ పి నీ చెల్లించి సీసీఐ ద్వారా పత్తికొనుగోలుచేయాలనిఈసందర్భంగాడా.కురువ విజయ్ కుమార్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అనంతపురం బీచుపల్లి, బింగిదొడ్డిమత్తాలి,ప్రతాప్ రెడ్డి, రవి, నీలిపల్లి నరసింహ,తిరుమలేష్,కుర్వపల్లివెంకటన్న,మల్దకల్లక్ష్మన్నతదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం కావస్తున్న రైతులకు వేయాల్సిన రైతు భరోసా డబ్బులు వేయకపోవడం దుర్మార్గమని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సిపిఎం పార్టీ అచ్చంపేట అమ్రాబాద్, పదర ఏరియా మూడవ కామ్రేడ్ సైదులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు అనేక బహిరంగ సభలలో రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్త పరిచారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆత్మ విమర్శ సమీక్ష చేసుకొని రైతులకు ఇచ్చిన భరోసా హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వము రైతు భరోసా సంవత్సరానికి 15 వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేస్తామని చెప్పారని ఇప్పటి వరకు ఒక్కసారి కూడా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం మాత్రమే రుణమాఫీ అయిందని మిగతా 50 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని దాని పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించాలని రైతులకు బ్యాంకు తో సంబంధం లేకుండా రెండు లక్షలు రైతుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మహాసభలలో గత మూడు సంవత్సరాలు ప్రజల కోసం చేసిన పోరాటాలను ఆత్మ పరిశీలన చేసుకొని భవిష్యత్తులో తీసుకునే కర్తవ్యాలను తీసుకొని ముందుకెళ్లి సిపిఎం పార్టీ గ్రామ గ్రామాన విస్తరించేటందుకు కృషి చేయాలని ఈ మహా సభ సందర్భంగా వారు అన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన మండల కమిటీ 3 మండలాల్లో పార్టీ విస్తరణ కోసం రాబోయే కాలంలో స్థానిక సమస్యలను గుర్తించి గ్రామాలలో ప్రజా ఆందోళన పోరాట కార్యక్రమాలు బలంగా నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్య నాయక్,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్,మండల కార్యదర్శి మల్లేష్,మండల నాయకులు సైదులు, అడ్వకేట్ మల్లేష్,శివకుమార్ బి. రాములు,నిర్మలమ్మ,వెంకటయ్య, బక్కయ్య,వాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల పక్షాన పోరాటం చేసిన ధర్మ బిక్షం

**తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్.**

**జిల్లా కేంద్రంలో 67వ వార్షికోత్సవ వేడుకలు**



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: గీత కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి చలించి వారి పక్షాన నిలబడి పోరాటాలు చేశారని తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆఫీస్ కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో 67 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గీత పనివారాల సంఘం వ్యవస్థాపకులు మాజీ ఎంపీ దివంగత నేత బొమ్మగాని ధర్మ బిక్షం చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘ%శీ% జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1957 వరంగల్ జిల్లా గార్ల గ్రామంలో తొలి సంఘంగా ఏర్పడిందని ఆయన అన్నారు. గీత వృత్తిని నిర్వీర్యం చేసేందుకు గతంలో ఎన్నో కుట్రలు జరిగాయని ఆ కుట్రలను బొమ్మగాని ధర్మభిక్షం తిప్పి కొట్టారని ఆయన అన్నారు. ఆయన ఒక కులానికి చెందిన వాడు కాదని ఆయన జీవితకాలం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేశారని తెలిపారు. గీత కార్మికుల అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి తాటి చెట్లను పెంచే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పటం హర్షనీయమని అన్నారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గీత కార్మికులను ఐక్యం చేసి వారి పక్షాన పోరాటాలు చేశారని అన్నారు. పార్టీలు వేరైనా గీత కార్మికులు తమ వృత్తి అభ్యున్నతికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కార్మికుల పిల్లలను ఉన్నంత విద్యవంతులుగా తయారుచేసి అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు 10 లక్షలు నష్టపరిహారం చెల్లించడంతో పాటు గీత కార్మికులకు 5 వేల రూపాయల పింఛన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ధర్మ బిక్షం వర్ధంతి, జయంతిని అధికారంగా జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనంజయుడు, తొట్ల ప్రభాకర్, తోగిరి మురళి, అనంతుల జానయ్య, బొడ్డు రామచంద్రయ్య, ఎల్ఐసి వెంక రెడ్డి, జానయ్య, దొంతగాని సత్యనారాయణ, బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, విష్ణు, బూర లింగయ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి.

**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :**



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఎగవేతపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు డిండి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వాన్ని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచి తప్పకుండా ప్రతి ఒక్కటి అమలు చేసిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తుందని అన్నారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలతోనే పబ్బం గడుపుతుందని త్వరలోనే ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్,బలుముల తిరుపతయ్య, పున్న లింగమయ్య,తండు చంద్రయ్య గౌడ్,గుర్రం సురేష్,ఎండి రషీద్,పీర్ మహమ్మద్,గొడుగు శ్రీశైలం,ఎండి బాసీత్, జయవర్ధన్, జంతుక రెనయ్య,బల్మూరు లక్ష్మయ్య,ఐలేష్ చారి,మునగపటి శ్రీను,పొలం శేఖర్,ఎండి నజీర్, బద్దెల తిరుపతయ్య,తండు శ్రీనయ్య,అన్వర్,బికుమాండ్ల వినోద్,సాయి,జహంగీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# అవురు పల్లి గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కలిసిన ప్రజలు, నాయకులు


**ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**



కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆవురుపల్లి గ్రామ ప్రజలు నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆదివారం ఉదయం జరిగిన సమావేశంలో అవురు పల్లి గ్రామ ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారిని కలిసి, గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అవురు పల్లి నుండి సింగంపల్లి వరకు మట్టి రోడ్డు నిర్మాణం, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రహరీ గోడ ఎత్తు పెంచడం, గ్రామంలో హాస్పిటల్ ఏర్పాటు మరియు సీసీ రోడ్ల నిర్మాణం వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావించబడ్డాయి.కలిసినవారిలో మాజీ సర్పంచ్ అలివేలు హరిమోహన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( సిఏసిఎస్ డైరెక్టర్ బాలాగోని వెంకటయ్య, నాయకులు గౌని వెంకటయ్య, మల్ రెడ్డి రఘుకిషోర్ రెడ్డి, రంగారావు, ఇట్టికాల నర్సిరెడ్డి, బాలమోని కృష్ణయ్య, అలవాల వెంకటయ్య, ధోనదుల రాజేశ్వర్, కిన్నెర వెంకటయ్య, మేడం మహేష్, నోముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా తీసుకున్న నిర్ణయాలు గ్రామ అభివృద్ధి కోసం పథకాలు రూపొందించడానికి దోహదం చేస్తాయని, గ్రామ సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ఆశిస్తున్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్ల శ్రీనివాస్ శెట్టి అన్నారు.

**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**



ఎస్బిఐ చైర్మన్ తన సొంత జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని( నేడే ఆదివారం) పాత మార్కెట్ యాడ్ లోని గణేష్ ఆలయంలో చిత్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్. వనపర్తి స్థానిక శాసనసభ్యులుతూడిమేఘారెడ్డి. నాగర్ కర్నూల్ స్థానిక శాసన సభ్యులు కూచి కుల్ల రాజేష్ రెడ్డి. ఎస్బిఐ సి జి ఎం రాజేష్ కుమార్. ఎస్బిఐ బ్యాంక్ రాష్ట్ర ఉమ్మడి జిల్లా అధికారులు ఉన్నారు. కలిసి బొక్కేలు శాల్వలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ ఫౌండేషన్ ఆదివారం లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ( సి ఎస్ ఆర్) కింద పాలు సేవా కార్యక్రమాలు స్వీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థని లకు సైకిల్స్ అందజేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ( సి ఎస్ ఆర్) కింద ఎస్బిఐ తరఫున వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పీ హై స్కూల్( బాలికల) కు చెందిన 50 మంది విద్యార్థినిలకు సైకిన్లు పంపిణీ చేశారు.

# జానకిరామ్ కు అరుదైన డాక్టరేట్ గౌరవ పురస్కారం

**యు.ఎస్. ఏ బార్కెల్ లోని తియోలాజికల్**
**యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ దీపక్ ఫెడ్రిడ్**
**చేతులమీదుగా సామాజిక సేవలో గుర్తించి డాక్టరేట్ పురస్కారం**
**డాక్టర్ దీపక్ ఫెడ్రిడ్, డాక్టర్ వెంకటస్వామి ల**
**చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ జానకిరామ్**
**తూప్రాన్, ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 20:**



మానవతావాది, అందరి ఆత్మీయుడు, ప్రేమస్వరూపుడు, ప్రముఖ సమాజ సేవకుడు తూప్రాన్ ముద్దుబిడ్డ జానకిరామ్ కు అరుదైన డాక్టరేట్ గౌరవ పురస్కారం ను అమెరికా బర్కెల్ లోని తియోలాజికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ దీపక్ ఫెడ్రిడ్ చేతులమీదుగా సామాజిక సేవను గుర్తించి డాక్టరేట్ పురస్కారంను ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ దీపక్ ఫిడ్రిడ్, డాక్టర్ వెంకటస్వామి ల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ తాను ఈ రోజు నా జీవితంలో మరువలేనిది, ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశం అని అన్నారు. ఇందుకు ప్రోత్సహించిన డాక్టర్ వెంకట స్వామి గారికి, డాక్టరేట్ ప్రదానం చేసిన డాక్టర్ దీపక్ ఫీడ్రిడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ ఫెడ్రిడ్ మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ ఒక నిర్దిష్ట రంగానికి, సమాజానికి విశిష్ట సేవలు అందించి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న మహనీయుని తెలిపారు. ఆయన అందించిన సహకారాన్ని గౌరవించే మార్గంగా డాక్టరేట్ ను జానకిరామ్ గారికి ఇవ్వబడిందనీ తెలిపారు. గౌరవ డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ చేసిన సమాజ సేవకు గుర్తింపుగా అధికారికంగా అందించ బడిందన్నారు. ఉన్నత విద్యా అర్హతను కలిగిఉన్నారు. స్టింగర్ గా, మండల రిపోర్టర్ గా, తాలూకా రిపోర్టర్ గా, స్టాఫ్ రిపోర్టర్ గా, ప్రధాన సంపాదకులుగా, ఎడిటర్ గా, సి.ఈ.ఓ గా అంచలంచలుగా ఒక్కో మెట్టు ఎక్కుతూ ఓ దిన పత్రిక కు చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జానకిరామ్ అన్ని రంగాల్లో రాణించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో స్వయం సేవక్ గా, ఘట నాయకునిగా, ముఖ్య శిక్షక్ గా, ఓ.టి.సి ప్రథమ వర్ష పూర్తి చేసి సమాజ నిర్మాణానికి కృషి చేశారు. అంతే కాకుండా ప్రముఖ ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ లో చేరి క్లబ్ ప్రెసిడెంట్ గా, జోన్ చైర్మన్ గా, డిస్ట్రిక్ట్ చైర్మన్ గా వేల సంఖ్యలో సేవా కార్యక్రమాలు చేపట్టారనీ తెలిపారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, మాస్క్ లు, మందులు అందించిన సేవాతత్పరుడన్నారు. కరోనా సమయంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డు గుండా కాలి నడకన వెళుతున్న వారికి కాళ్ళకు బొబ్బలు రావడం తో చెల్లించి 500 పాదరక్షలు (చెప్పులు) పంపిణీ చేశారు. ఆకలి తో అలమిటించిన వారి ఆకలి తీర్చడానికి భోజనం, పులిహోర ప్యాకిట్లు, త్రాగు నీటి సౌకర్యంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న జానకిరామ్ గారికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేయడం చాలా గర్వంగా ఉందని అన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డు అనేది డాక్టరేట్ సంస్థ తో ముందస్తు అందించబడిందన్నారు. అవార్డు గ్రహీత డాక్టర్ జానకిరామ్ సిఆర్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్ గౌరవనీయుడు డాక్టర్ జానకిరామ్ అందుకని, అటువంటి డిగ్రీలు ఒకరి కరికులం విటే లో ఒక అవార్డుగా జాబితా చేయబడి ఉండి అందించబడిందన్నారు. ఈ గౌరవప్రదమైన డాక్టర్ జానకిరామ్ వినియోగానికి సంబంధించి, ఉన్నత సంస్థల విధానాల గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ జానకిరామ్ ఇక ముందు నుంచి డా" వారి పేరుకు ముందు వినియోగించడానికి ప్రధానం చేయడం జరిగింది. ఉన్నత సంస్థతో అనుసంధానించి మరింత సేవ చేయడానికి ప్రోత్సహిస్తూ జారీ చేయడం జరిగింది. ఇది వారి ఔన్నత్యానికి

సంబంధించినది. విస్తృత సమాజంలో సంప్రదాయం ప్రకారం, గౌరవ డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ కరస్పాండెన్స్‌లో "డా" శీర్షికను ఉపయోగించడానికి ప్రధానం చేయడం జరిగింది. గ్రహీత సంస్థ మౌఖికంగా, వ్రాతపూర్వకంగా "డా" అని సంబోధించవచ్చు అని అన్నారు. వారి వృత్తి/వ్యక్తిగత జీవితంలో "డా" అని సంబోధించవలెనని తెలిపారు. గౌరవాన్ని స్వీకరించడానికి జానకిరామ్ అర్హత పొందారని తెలియజేశారు. ఇక మీదట మౌఖికంగా, వ్రాతపూర్వకంగా ప్రసంగించడం కొనసాగుతుందనీ తెలిపారు. గౌరవ ఉపసర్గను జానకిరామ్ ఉపయోగించడానికి ప్రముఖ వ్యక్తుల జాబితాలో చేర్చడమైనందని పేర్కొన్నారు. డాక్టర్ జానకిరామ్ తన జ్ఞాపకాల ప్రక్రియ ఎడిటర్ గా రచయితగా కవిగా, సమాజ సేవకుడిగా ఆయన డాక్టరేట్ పొందారని, ఆయనకు డజన్ల కొద్దీ గౌరవ పురస్కారాలు లభించాయన్నారు. ఆయన కుటుంబం మరియు సన్నిహిత మిత్రులు అందరి వ్యక్తులచే "డా. జానకిరామ్" అని పిలవడానికి ఇష్టపడి . గౌరవ డాక్టరేట్ డిగ్రీలు పట్టా సర్టిఫికెట్ పొందారని తెలియజేశారు. గ్రాడ్యుయేషన్ వేడుకలో జానకిరామ్ కు ప్రధానం చేశారు. గ్రాడ్యుయేట్ల ముందు అంగీకార ప్రసంగం చేయడానికి డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ ఆహ్వానించబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమం వేడుక జానకిరామ్ జీవితంలో ముఖ్యాంశంగా ఉంటుందన్నారు. గౌరవ డాక్టరేట్ డిగ్రీ కోసం జానకీరాం నామినేట్ చేయగా అన్ని విషయాలు నిశితంగా పరిశీలించి అర్హుడిగా గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేశామని స్పష్టం చేశారు. ఆమోదం పొందే ముందు అనేక కమిటీల ద్వారా అధికారిక ఆమోదం పొందిన తర్వాత మా ఆహ్వానం మేరకు జానకిరామ్ కు డాక్టరేట్ ప్రదానం చేశామన్నారు. సందర్భానుసారంగా జానకిరామ్ గారికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేయబడ్డాయనీ తెలిపారు. ప్రామాణికత ద్వారా సంపాదించిన ప్రామాణికమైన డాక్టరేట్ గా పరిగణించబడుతుందని అన్నారు. డాక్టరేట్ అవార్డు గ్రహీత జానకిరామ్ అకడమిక్ స్కాలర్‌షిప్‌ను ప్రదర్శించి డాక్టరేట్ అవార్డుకు అర్హత సాధించాడని పేర్కొన్నారు. గణనీయమైన గౌరవ డాక్టరేట్ డిగ్రీల గ్రహీత జానకిరామ్ కు అకడమిక్ దుస్తులను అందించడం తో గౌరవ గ్రాడ్యుయేట్లు సముచితమైన పూర్తి-దుస్తుల గౌను ధరించి సర్టిఫికెట్ పొందారని తెలియజేశారు. డాక్టరేట్ అవార్డు డిగ్రీని గౌరవంగా పరిగణిస్తారనీ తెలిపారు. తగిన స్థాయి సాధించిన జానకిరామ్ గారికి శాశ్వతంగా ఇవ్వబడతాయన్నారు. నిర్దిష్ట పరిస్థితులలో జానకిరామ్ గారు నిర్వహించే కార్యాలయ స్వభావం, ప్రవచనం పూర్తి చేయడం రెండింటికీ డాక్టరేట్ అవార్డు డిగ్రీని ప్రదానం చేశామన్నారు. "డాక్టరేట్ అనేది పూర్తి అకడమిక్ డిగ్రీగా పరిగణించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటస్వామి, హర్షవర్ధన్ లు పాల్గొన్నారు

## స్వర్గీయ రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం లయన్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం


ప్రారంభించిన మాజీ మంత్రి,
రాంరెడ్డి దామోదర్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్వర్గీయ రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ సూర్యాపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు తన సతీమణి స్వర్గీయ రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం సూర్యాపేట మండలం కాసరాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి సహకారంతో సూర్యాపేట నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సూర్యాపేట లయన్స్ ఐ హాస్పిటల్ నందు ఆదునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంటి శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహిస్తారని, ప్రైవేటు ఆసుపత్రిలో యాభై వేల వరకు ఖర్చవుతుందని, కాబట్టి పేదలు ఉచిత ఆపరేషన్ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గతంలో స్వర్గీయ మీలా సత్యనారాయణ చైర్మన్ గా వున్న సమయంలో తాను శాసనసభ్యునిగా లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి సహాయం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 500 మందికి కంటి పరిక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు సూర్యాపేట లయన్స్ ఐ హాస్పిటల్ నందు సోమవారం నుండి ఆపరేషన్ లు చేస్తామని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, కోశాధికారి చిలుముల శ్రీనివాస రెడ్డి, నంద్యాల నర్సింహ రెడ్డి, సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అబ్దుల్ రహీం, చెంచల శ్రీనివాస్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, పోలగాని సైదులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలపై దాడులు సహించం.

దాడులపై స్పందించని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
వెంటనే ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్.
మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చల్లా వెంకటేష్. చేగుంట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 20 :



మెదక్ జిల్లా చేగుంట మండలం, చందాయిపేట గ్రామ తాజా మాజీ వార్డ్ చల్లా వెంకటేష్ దాడులను ఖండించని రేవంత్ రెడ్డి. తెలంగాణ ముఖ్యమంత్రి బేసరతగా హిందూ ప్రజల మనోభావాలు దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్నాడని జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చల్లా వెంకటేష్ అలియాస్ సీఎం వెంకట్ అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్నటువంటి దాడులను ఖండించని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హిందూ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా, వ్యవహరించడంతోపాటు,నిందితులను పట్టుకోవడంలో గాని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కానున్న రోజుల్లో తెలంగాణ హిందూ ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. కుమారి ఆంటీ హొటల్ విషయంలో స్పందించిన సీఎం,కెసిఆర్ హాస్పిటల్ లో అనారోగ్యంతో ఉన్నప్పుడు స్పందించిన సీఎం, మరి హిందూ దేవాలయాలపై జరుగుతున్న దారులపై మాట్లాడకపోవడం దారుణం అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఉందామని ఎద్దేవా చేశారు. ఏదేమైనాప్పటికీ హిందువుల సహనాన్ని పరీక్షించడం తగదని, హిందూ దేవాలయ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, స్పందించకపోవడం చాలా బాధాకరమని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఒక రకంగా ఎన్నికల తర్వాత ఒక రకంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో దొందు దొన్నానని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడడంతో భారతదేశంలో మోడీ నాయకత్వంలో సుస్థిరమైన ప్రజాపాలన అందించడంలో అస్యక్తి లేదన్నారు.

## నాడు పోలీస్ నేడు టీచర్

**ప్రజాగొంతుక. కామారెడ్డి /మాచారెడ్డి. ప్రతినిధి. (కరుణాకర్ )20.24.**



ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో ఎస్జీటీగా ఉద్యోగం సాధించిన మహిళా కానిస్టేబుల్ సౌజన్య, ఓవైపు పోలీస్ ఉద్యోగం చేస్తూ డీఎస్సీ ప్రిపేరై ఉద్యోగం సాధించినందుకు స్థానిక పోలీస్ స్టేషన్ మాచారెడ్డి లో సన్మానం చేసి వీడ్కోలు చేయడం జరిగింది. ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో సాధిస్తే ఏదైనా సాధ్యం కానిది ఉండదు అని పోలీసుల విధులు నిర్వహిస్తూ టీచరుగా మరో ఉద్యోగాన్ని సాదించినందుకు సౌజన్యను అభినందించారు

## ఉప్పలమ్మ పండగ వేడుకల్లో ఎమ్మెల్యే

**ప్రజా గొంతుక**
**బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,నారాయణపురం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద జరిగిన ఉప్పలమ్మ పండుగ వేడుకలలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించారు. అనంతరం డైరీ ఫామ్ సందర్శించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ,ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, కృష్ణంరాజు ,వడ్డేపల్లి మల్లారెడ్డి, బాల్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంరైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి రూ:7500 రూపాయిలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందికి గురిచేస్తుందని, రైతే రాజు అనీ ఇప్పుడు నిదానాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా 15వేల రూపాయలు ఎగ్గొట్టి రైతులను మోసం చేశారు అన్నారు,పెన్షన్ లో నెలకు 4వేల రూపాయిలు , వికలాంగులకు 6వేల రూపాయిలు, కల్యాణ లక్ష్మి,లక్ష రూపాయల తులం బంగారం,నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, వైస్ చైర్మన్ రాధా, మండల కోఆర్డినేటర్ ఫిరోజ్, వడ్డేపల్లి మల్లారెడ్డి, కో ఆప్షన్ మాజీ మెంబర్ షబ్బీర్,పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్, మండల ఉపాధ్యక్షుడు జావిద్, సోషల్ మీడియా పడిగెలకరుణాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పలువురికి ఆదర్శంగా నిలిచిన సౌజన్య



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పేద కుటుంభం లో వికసించిన కుసుమం తేలుకంటి సౌజన్య ఆని గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలం లోని అలింపూర్ గ్రామ తోటి ఉద్యోగి కారోబార్ మురళి చిన్న కుమార్తె 2024 డీఎస్సీ లో నెల రోజులు ఇంట్లోనే ఇద్దరూ సోదరిమనులు సింధూజ. స్పందన. బావలు చిరంజీవి, నరేష్ ల సలహాలు సూచనలతో చదివి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా జాబ్ సాధించినందుకు గాను ఆమెను తండ్రి మురళి ని ఘనంగా శాలువా తో సన్మానం చేసారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కారోబార్ గా తక్కువ వేతనమ్ తో కుటుంబాన్ని వెళ్ళదీస్తూ ముగ్గురు కుమార్తె. ఒక కుమారుడిని చదివించి పలువురికి ఆదర్శం గా నిలిచారాని అన్నారు. స్పెషల్ ఏడ్యూకేషన్ లోఎస్ జి టిఉద్యోగం పొందిన సౌజన్య గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. జనగామ జిల్లాలోనే 4 వ ర్యాంకు సాధించి అటు ఉరుకు ,ఇటు తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చిందాన్నారు. చదువుకు. ఉద్యోగానికి పేదరికం అడ్డురాదని నిరూపించిందన్నారు.. కార్యక్రమం లో కారోబార్లు కొండ లలిత. గొల్లపల్లి బాబూగౌడ్. ముక్క నాగయ్య. గుజ్జుక శ్రీనివాస్. వనం చంద్ర శేఖర్. కాళ్ళ ప్రభాకర్. టేకులపల్లి రాజు. శ్రీనివాస్. సురేష్ పాల్గొన్నారు

# దళారులను నమ్మి మోసపోవద్దు

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేటమండలంలోని ఇటుకలపల్లి, రామచంద్రపురం ,కొన్నె, పడమటికేశవపూర్, నాగిరెడ్డిపల్లి గంగాపురం, గ్రామాలలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. గ్రేడ్ వన్ వడ్లకు 2320, రూ. సాధారణ వడ్లకు రూ. 2300, సన్న వడ్లకు రూ. 500 బోనస్ గా చెల్లించనున్నట్లు తెలిపారు. త్వరలోనే రైతులందరికీ రైతు భరోసాతో పాటు రైతు రుణమాఫీని ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, వైస్ చైర్మన్ రాధా, డైరెక్టర్లు బెజడి సిద్ధులు, లక్ష్మణ్ ,సీఈవోబాలస్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జంగిటి విద్యనాథ్, మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, అల్వాల ఎల్లయ్య, గిద్దల రమేష్, ఆముదాల మల్లారెడ్డి, వేముల వెంకట్ గౌడ్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి ,రాజేష్, దేవరకొండ రమేష్,నీల రమేష్, యూత్ యువ నాయకుడు ఎద్దు హరీష్, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ భవని శశిధర్ రెడ్డి, రామచంద్రపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, బైరగోని కనకయ్య ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.





# బస్సు సౌకర్యం కల్పించాలి

## సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గంగాపురం సిపిఎం గ్రామ శాఖ మహాసభల సందర్భంగా పిట్టల పురుషోత్తం ఎన్నుకోవడం జరిగిందని, ఈ మహాసభకు ఇండ్ల రాములు అధ్యక్షతన వహించి ఈ సందర్భంగా సిపిఎం పార్టీమండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మాట్లాడుతూ గంగాపురం నాగిరెడ్డిపల్లి గ్రామాలకుబస్సు సౌకర్యం కల్పించాలని కోరారు జనగామ గంగాపురం నాగిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా చేర్యాల వరకు తిరిగి చేర్యాల నుండి గంగాపురం జనగామ వరకు నడపాలి కనీసం రెండు ట్రిప్పులు నడపాలని అన్నారు గంగపురం నాగిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేకపోవడం అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా గ్రామాల ప్రజలు ఉచిత బస్సు సౌకర్యానికి నోచుకోవడం లేదని ఈ రెండు గ్రామాలకు వెంటనే కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రామగళ్ళ అశోక్ ,తాడెం రాములు, గ్రామ నాయకులు బంగారం రమేష్ ,శాంతి కుమార్ ,సిద్దయ్య సుదర్శన్, పాండు,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

